RNI No. APTEL/2008/23088
# తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in




EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:110 TUESDAY ,SEPTEMBER 29,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :110 మంగళవారం, సెప్టెంబర్ 29, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



## బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ : బహదూర్‌గూడలో బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులో భూములు కోల్పోతున్న రైతులతో కేటీఆర్ సమావేశమయ్యారు. అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కోసం సేకరించిన 5000 ఎకరాల్లో చాలా భూమి ఖాళీగా ఉందని, అక్కడ బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్‌కు తాము వ్యతిరేకం కాదన్న ఆయన అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బహదూర్ గూడా బుల్లెట్ ట్రైన్ బాధిత రైతులతో 2లో




# ఇప్పుడు గుజరాత్ వర్సెస్ దేశం

**ఇది నార్త్ వర్సెస్ సౌత్ కాదు, గుజరాత్ వర్సెస్ దేశం అని వ్యాఖ్య**

**ఓటర్ల జాబితా నుంచి 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపణ**

**రాహుల్ గాంధీని కలిశాకే కాంగ్రెస్‌లో చేరానన్న రేవంత్**

### కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు

తెలంగాణ పత్రిక: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంపై, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రస్తుతం దేశంలో ఉత్తర, దక్షిణ భారత్ మధ్య కాకుండా, 'గుజరాత్ వర్సెస్ దేశం' అన్నట్లుగా పరిస్థితులు నెలకొన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. అసోంకు చెందిన 'ప్రతిదిన్' దినపత్రిక "భారత్ తదుపరి అధ్యాయం" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మిగతా2లో

## UPI ఛార్జీలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు కేంద్రం, ఆర్‌బీఐకి నోటీసులు..




తెలంగాణ పత్రిక ప్రతినిధి :రూ.2,000 దాటిన కొన్ని యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ విధింపును సవాల్ చేస్తూ పిటిషన్- ఛార్జీల నిర్ణయంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ- కేంద్రం, ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐకి నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశంయూపీఐ చెల్లింపులపై కొత్త ఛార్జీల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. రూ.2,000 కంటే ఎక్కువ యూపీఐ మర్చంట్ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించాలన్న కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ 2లో




## ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ..

**దానం నాగేందర్‌పై అనర్హత వేటుతో ఖైరతాబాద్ స్థానం ఖాళీ**

**అసెంబ్లీ నుంచి అధికారికంగా గెజిట్ నోటిఫికేషన్ జారీ**

**హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీంకోర్టు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేయడమే కారణం**

**ఉప ఎన్నికలో గెలుపుపై ధీమా వ్యక్తం చేసిన దానం నాగేందర్**

తెలంగాణలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటంతో ఈ స్థానాన్ని ఖాళీగా గుర్తిస్తూ తెలంగాణ శాసనసభ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.




## రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్.. దేవుళ్లను కూడా విభజిస్తారా?

- రాముడు, శివుడి మధ్య రేవంత్ రెడ్డి రాజకీయ చిచ్చు పెడుతున్నారన్న బండి సంజయ్
- కులం, ప్రాంతం తర్వాత దేవుళ్లను కూడా విభజిస్తున్న కాంగ్రెస్ అని విమర్శ
- దక్షిణ కాశీ, దక్షిణ అయోధ్య ఉన్న రాష్ట్రంలో ఇలాంటి రాజకీయాలు సరికాదంటూ హితవు
- ప్రధాని మోదీ కాశీ విశ్వనాథుని భక్తుడని, వేములవాడకు వచ్చారని గుర్తుచేశారు
- ఓట్ల కోసం దేవుళ్లను వాడుకుని, ఇప్పుడు విభజిస్తున్నారని తీవ్ర ఆరోపణ



## సిరిసిల్లపై సీఎం రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్ అసలు వ్యూహం ఏంటి ఏం జరగబోతోంది..?

తెలంగాణ పత్రిక ప్రత్యేక విశ్లేషణ: తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి చూపు రాజన్న సిరిసిల్లపైనే నిలిచింది. గులాబీ పార్టీకి అడ్డాగా, బలమైన కంచుకోటగా పేరున్న సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా పాతడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నెల 30న జరగబోయే భారీ బహిరంగ సభను కేవలం ఒక సాధారణ సభగా కాకుండా, ఉత్తర తెలంగాణ రాజకీయ దిశను మార్చే టర్నింగ్ పాయింట్‌గా మలచాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు విశ్లేషకులు మిగతా2లో

## తెలంగాణ లో విద్యార్థులకు చదువుకు కొండంత అండ ఉచిత బస్సు ప్రయాణం




తెలంగాణ పత్రిక స్పెషల్ స్టోరీ హైదరాబాద్:తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే వేలాది మంది ఆడపిల్లల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతోంది. పల్లెల నుండి గ్రామీణ ప్రాంతాల దాకా, పట్టణాల నుండి నగరాల వరకు ఉదయాన్నే పుస్తకాల బ్యాగులతో బస్సు ఎక్కే ప్రతీ విద్యార్థిని మొహంలో ఇప్పుడు ఒక కొత్త ధైర్యం, ఆనందం కనిపిస్తోంది. ఈ పథకం కేవలం ఒక రవాణా సదుపాయం మాత్రమే కాకుండా, పేద మరియు దిగువ మధ్యతరగతి కుటుంబాల విద్యార్థినుల ఉన్నత చదువులకు కొండంత అండగా నిలిచింది. మిగతా2లో

## భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వం చేయలేని విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా, ఏ ప్రభుత్వం చేయలేని గొప్ప పనిని మన తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చేసి చూపించింది. వందలాది కోట్ల రూపాయల ఖర్చును సైతం లెక్కచేయకుండా, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఉచిత సన్న బియ్యం పంపిణీకి మిగతా2లో

# సర్' వివాదం

## CEC రాజీనామాకు ఖర్గే డిమాండ్- ప్రతిపక్షంపై నడ్డా ఫైర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి:సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు- ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాల విమర్శలు- ఖర్గే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) అంశం దేశ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సంఘం



పనితీరుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలో ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ 2లో

# సుర్రుమంటోన్న సూరీడు

**తెలంగాణలో 4 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు వచ్చే 2 రోజులు జాగ్రత్త.!**

తెలంగాణ పత్రిక :ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణం కన్నా మూడు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా మూడు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపింది. నిజామాబాద్, మహబూబ్‌నగర్



జిల్లాల్లో సాధారణం కన్నా నాలుగు డిగ్రీలు అధికమయ్యాయని వివరించింది. రాబోయే రెండు రోజుల్లో మరో రెండు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవడం గమనార్హం.

# ఇప్పుడు గుజరాత్ వర్సెస్ దేశం

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ అభివృద్ధికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఏమాత్రం సహకరించడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) టెండర్లకు కేంద్రం ఉద్దేశపూర్వకంగానే అనుమతులు నిలిపివేసిందని మండిపడ్డారు. దేశం నిధులను గుజరాత్‌కు మాత్రమే తరలిస్తున్నారని, అందుకే ఇది గుజరాత్ వర్సెస్ దేశం అనే పోరాటంగా మారిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) పేరుతో కేంద్ర ప్రభుత్వం పెద్ద కుట్రకు పాల్పడుతోందని రేవంత్ ఆరోపించారు. ఈ ప్రక్రియ ద్వారా పేదలు, ప్రతిపక్ష మద్దతుదారుల ఓట్లను తొలగిస్తున్నారని, ఇప్పటికే దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించారని, భవిష్యత్తులో మరిన్ని ఓట్లు తొలగించే ప్రణాళికతో ఉన్నారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్ గో బ్యాక్' ఉద్యమం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం తన రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని దుయ్యబట్టారు.

**రెండుసార్లు కాంగ్రెస్ అభ్యర్థులపై గెలిచా**

తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న రేవంత్ రెడ్డి, ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై రెండుసార్లు గెలిచానని, అయితే నాటి ప్రభుత్వంతో పోరాడేందుకు ప్రతిపక్షంలో ఉన్న టీడీపీలో చేరానని తెలిపారు. 2014 తర్వాత తెలంగాణలో పోరాటం ప్రధానంగా కేసీఆర్‌కు, తనకు మధ్యనే జరిగిందని, తాను అసెంబ్లీలో కంటే జైలులోనే ఎక్కువ సమయం గడపాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. 2017లో రాహుల్ గాంధీని కలిసిన తర్వాత కాంగ్రెస్‌లో చేరానని, ఆయనే తన నాయకుడని నిర్ణయించుకున్నానని చెప్పారు. రాహుల్ గాంధీకి వ్యక్తిగత ఎజెండా లేదని, ఆయన దేశ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తారని కొనియాడారు. తెలంగాణ రాజకీయాల్లో బీజేపీకి పెద్దగా ప్రాధాన్యం లేదని, రాష్ట్రంలో కాంగ్రెస్‌దే ఏకపక్ష ఆధిపత్యమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు

శంషాబాద్ ఎయిర్?పోర్ట్? కోసం సేకరించిన 5000 ఎకరాల్లో చాలా భూమి ఖాళీగా ఉందని, అక్కడ బుల్లెట్ ట్రైన్ టెర్మినల్ ఎందుకు ఏర్పాటు చేయడం లేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. బుల్లెట్ ట్రైన్?కు తాము వ్యతిరేకం కాదన్న ఆయన అవసరం ఉన్న మేరకు కాకుండా ఎక్కువ భూములు తీసుకొని దందా చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. బహదూర్ గూడా బుల్లెట్ ట్రైన్ బాధిత రైతులతో తెలంగాణ భవన్?లో కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి, నేతలు సమావేశమయ్యారు. తరాలుగా భూములు సాగు చేసుకుంటున్న తమను కబ్జాదారులు అంటున్నారని, పోలీసులతో బెదిరిస్తున్నారని రైతులు వాపోయారు. ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తమకు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చి చేయలేదని తెలిపారు. సమావేశానికి వస్తున్న రైతుల ఫోటోలను పోలీసులు తీసుకోవడాన్ని తప్పుపట్టిన కేటీఆర్.. తులం బంగారం ఇస్తామని, నెలకు రూ.2,500 ఇస్తామని హామీలు ఇచ్చి మోసం చేస్తే వారి ఫోటోలు పోలీస్ స్టేషన్లలో పెట్టాలని మండిపడ్డారు. పోలీసులు ఫోటోలు తీస్తే ఆ పోలీసుల ఫోటోలు తీసుకొని కేసీఆర్?కు పంపాలని రైతులకు సూచించారు. బహదూర్ గూడ సమస్య కేసీఆర్ దృష్టికి వచ్చి ఉంటే వెంటనే పరిష్కారం చేసే వారన్న ఆయన ఎమ్మెల్యే ప్రకాశ్? గౌడ్ ఒక్కసారి బహదూర్ గూడ సమస్యను తమ దృష్టికి తీసుకురాలేదని చెప్పారు. నాడు ఎమ్మెల్యేకు పూర్తి పెత్తనం ఇవ్వడంతో సమస్య వేరే వాళ్ల దృష్టికి రాలేదని పేర్కొన్నారు.

**పేదలపై మాత్రమే ప్రతాపం**

పట్టాలు ఇప్పించకపోతే రాళ్లతో కొట్టాలని ఎమ్మెల్యే ప్రకాశ్? గౌడ్ అన్నారని, ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారని.. ఇప్పుడు ఎవరిని కొట్టాలని కేటీఆర్ నిలదీశారు. మంచి పనులు చేస్తే రేవంత్ రెడ్డి పాట పెట్టుకుంటారని, మూడేళ్లు అయినా ట్యాంక్ బండ్ వద్ద కేసీఆర్ పాటలు మార్మోగుతున్నాయన్న కేటీఆర్, పైసలు ఇస్తే పాటలు పెట్టుకుంటారా అని ప్రశ్నించారు. సీఎం, హైడ్రాకు పెద్దల భూములు, ఇండ్లు కనిపించవని, పేదలపై మాత్రమే ప్రతాపం చూపుతారని ఆరోపించారు. కేవీఆర్, బలరాం నాయక్, వివేక్ భూములు కనిపించడం లేదా అని అడిగారు.

**సుప్రీంకోర్టుకు వెళ్తాం**

ఫార్మాసిటీ భూములు వెనక్కు ఇస్తామన్న కాంగ్రెస్ మోసం చేసిందని, ఫ్యూచర్ సిటీలో ఎవరైనా పెట్టుబడులు పెడితే నష్టపోతారని జాగ్రత్త అని కేటీఆర్ మరోమారు వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రిగా అవుతారని, ఎమ్మెల్యేగా కార్తిక్ రెడ్డి చేతుల మీదుగా బహుదూర్ గూడ రైతులకు పట్టాలు ఇప్పిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బహదూర్ గూడ భూములపై కార్తిక్ రెడ్డి ఇప్పటికే హైకోర్టుకు వెళ్లారని, అవసరమైతే బీఆర్ఎస్ పార్టీ తరపున సుప్రీంకోర్టుకు వెళ్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. "420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు భూములు తీసుకుంటున్నారు. బహదూర్‌గూడ రైతుల సమస్య గతంలో కేసీఆర్ దృష్టికి తెచ్చి ఉంటే 10 నిమిషాల్లో పరిష్కరించేవారు. బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివి అయితే పోలీసుల పహారా ఎందుకు?. ఇందిరమ్మ రాజ్యం అంటే పెద్దల భూములు ముట్టకుండా పేదల భూములు తీసుకోవటమా?. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు. ఈ పేదల తరఫున పోరాడేందుకు బీఆర్ఎస్ ఉంది. భూములు కొనటం అమ్మడమే రేవంత్ రెడ్డికి తెలిసిన ఏకైక విద్య. ఫార్మాసిటీకి సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇస్తామని గతంలో అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫార్మాసిటీ భూములు తిరిగి ఎందుకు ఇవ్వలేదు?"
– కేటీఆర్, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు

# UPI ఛార్జీలపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు కేంద్రం, ఆర్‌బీఐకి నోటీసులు..

రూ.2,000 దాటిన కొన్ని యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ విధింపును సవాల్ చేస్తూ పిటిషన్– ఛార్జీల నిర్ణయంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరణ– కేంద్రం, ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐకి నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశంయూపీఐ చెల్లింపులపై కొత్త ఛార్జీల వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. రూ.2,000 కంటే ఎక్కువ యూపీఐ మర్చంట్ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ ఠి విధించాలన్న కేంద్రం నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. అయితే ఆ కొత్త విధానం అమలుపై మాత్రం స్టే ఇవ్వడానికి నిరాకరించింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి.మోహనతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.నాలుగు వారాల్లో కౌంటర్ అఫిడవిట్ కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ), నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) తమ కౌంటర్ అఫిడవిట్ నాలుగు వారాల్లో దాఖలు చేయాలని ఆదేశించింది. పిటిషన్ దాఖలు చేసిన న్యాయవాది అంజన్ దత్తా తరపు న్యాయవాది, సమాధానాలు దాఖలు చేసే వరకు కొత్త ఛార్జీల అమలుపై స్టే ఇవ్వాలని కోర్టును కోరారు. అయితే ధర్మాసనం అందుకు అంగీకరించలేదు. ఈ అంశం న్యాయపరమైన దానికంటే సాంకేతిక అంశాలతో ఎక్కువగా ముడిపడి ఉందని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

**అసలు కొత్త ఛార్జీ ఏంటి?**

కేంద్రం తీసుకొచ్చిన కొత్త విధానం ప్రకారం, అక్టోబర్ 15 నుంచి రూ.2,000 కంటే ఎక్కువ విలువైన కొన్ని యూపీఐ పర్సన్-టు-మర్చంట్ (పీ2ఎం) చెల్లింపులపై 0.4 శాతం ఎండీఆర్ వర్తిస్తుంది. దాదాపు ఆరు సంవత్సరాలుగా యూపీఐ చెల్లింపులు ఎలాంటి ఎండీఆర్ లేకుండా కొనసాగుతున్న నేపథ్యంలో ఆ మార్పు వస్తోంది. అయితే ప్రతి యూపీఐ చెల్లింపుపై కూడా ఆ ఛార్జీ ఉండదు. పర్సన్-టు-పర్సన్ (పీ2పీ) లావాదేవీలు, చిన్న మొత్తాల చెల్లింపులు ఆ ఛార్జీ పరిధిలోకి రావు.

**'96 శాతం మందికి మినహాయింపు'**

కేంద్రం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్. వెంకటరామన్ మాట్లాడుతూ, గేట్‌వేను ఉపయోగించే వారిలో 96 శాతం మందికి మినహాయింపు ఉంటుందని కోర్టుకు తెలిపారు. రూ.75,000, అంతకంటే ఎక్కువ చెల్లింపులకు ఎండీఆర్ గరిష్ఠంగా రూ.300గా ఉంటుంది. రైల్వేలు, టెలికాం, బీమా, ఇంధనం, వ్యవసాయ ఉత్పత్తుల వంటి తక్కువ లాభాలతో పనిచేసే కొన్ని రంగాలకు రూ.2,000 పైన లావాదేవీకి రూ.5 చొప్పున ఫ్లాట్ ఎండీఆర్ ఉంటుంది. మ్యూచువల్ ఫండ్స్, సెక్యూరిటీలకు సంబంధించిన చెల్లింపులు, స్టాక్ బ్రోకర్లు, డీలర్ల ద్వారా జరిగే లావాదేవీలకు 0.02 శాతం ఎండీఆర్ ఉంటుంది. వీటికి కూడా గరిష్ఠ పరిమితి రూ.300గా నిర్ణయించారు.పిటిషనర్? ఏమన్నారు? కొత్త ఎండీఆర్ విధానాన్ని సరైన చట్టపరమైన ప్రక్రియ, పారదర్శకత, ప్రజలతో సంప్రదింపులు లేకుండా తీసుకొచ్చారని పిటిషనర్ వాదించారు. చిన్న వ్యాపారులపై అదనపు భారం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. అలాగే యూపీఐకి, రూపే డెబిట్ కార్డులకు వేర్వేరు నిబంధనలు ఎందుకు ఉన్నాయనే అంశాన్ని కూడా పిటిషన్‌లో ప్రశ్నించారు. భవిష్యత్తులో ఎండీఆర్ నిర్ణయించేటప్పుడు వ్యాపారి టర్నోవర్, ఎంఎస్ఎంఈ స్థాయి, లాభాల మార్జిన్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఇక పర్సన్-టు-పర్సన్ లావాదేవీలకు మాత్రం ఎలాంటి ఛార్జీ ఉండదు. ఇవి యూపీఐ లావాదేవీల పరిమాణంలో 37 శాతం, మొత్తం విలువలో 70 శాతం వాటా కలిగి ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసినప్పటికీ, అక్టోబర్ 15 నుంచి అమలుకానున్న ఎండీఆర్ విధానంపై స్టే ఇవ్వలేదు. అంటే న్యాయపరమైన అడ్డంకి లేనట్లే. దీంతో తదుపరి విచారణలో కేంద్రం, ఆర్‌బీఐ, ఎన్‌పీసీఐ సమాధానాలపై ఆ కేసు ఎలా ముందుకు వెళ్తుందనేది ఆధారపడి ఉంది.

# సిరిసిల్లపై సీఎం రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్ అసలు వ్యూహం ఏంటి ఏం జరగబోతోంది..?

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు అందరి చూపు రాజన్న సిరిసిల్లపైనే నిలిచింది. గులాబీ పార్టీకి అడ్డాగా, బలమైన కంచుకోటగా పేరున్న సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా పాతడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి వ్యూహాలు రచిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ నెల 30న జరగబోయే భారీ బహిరంగ సభను కేవలం ఒక సాధారణ సభగా కాకుండా, ఉత్తర తెలంగాణ రాజకీయ దిశను మార్చే టర్నింగ్ పాయింట్‌గా మలచాలని కాంగ్రెస్ నాయకత్వం భావిస్తున్నట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రత్యక్షంగా ఎమ్మెల్యే లేని లోటును పూడ్చేందుకు ప్రభుత్వం పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఏకంగా ముగ్గురు మంత్రులు, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వయంగా రంగంలోకి దిగి ఏర్పాట్లను, జనసమీకరణను పరిశీలిస్తున్నారు. ఒక నియోజకవర్గం కోసం ఇంతమంది ప్రముఖ నాయకులు నేరుగా గ్రౌండ్‌లో మోహరించడం ప్రస్తుత రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. సిరిసిల్లలో ఎమ్మెల్యే లేరనే లోటును అధిగమించడానికి, నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) నుంచే ఈ ప్రాంత అభివృద్ధి బాధ్యతలను సీఎం రేవంత్ రెడ్డి తన పరిశీలనలోకి తీసుకుంటారని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దశాబ్దాలుగా వలసలతో అల్లాడిన సిరిసిల్ల నేతన్నలకు శాశ్వత భరోసా కల్పించడం, పవర్లూమ్ రంగానికి రికార్డు స్థాయి సబ్సిడీలు, ప్రత్యేక నిధుల కేటాయింపుపై ఈ సభలో స్పష్టమైన కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉందని కార్మిక వర్గాలు ఆశిస్తున్నాయి. గులాబీ అగ్రనేతల సొంత గడ్డపైనే కాంగ్రెస్ జెండాను పాతడం ద్వారా, ఉత్తర తెలంగాణ మొత్తం పార్టీ ప్రభంజనం సృష్టించాలనేది కాంగ్రెస్ అసలు మాస్టర్ ప్లాన్‌గా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ నెల 30న జరగబోయే సభలో సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్ల ప్రజలకు, ముఖ్యంగా పద్మశాలీ కార్మికులకు భారీ వరాలు ప్రకటించే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. పెండింగ్ సమస్యల పరిష్కారం, కార్మికుల సంక్షేమ బోర్డు, నేతన్నలకు ఆర్థిక సహాయం వంటి కీలక అంశాలపై ఆయన స్పష్టత ఇస్తారని భావిస్తున్నారు. రాష్ట్ర రాజకీయాలను మార్చే వ్యూహంతో సిరిసిల్లలో మూడు రంగుల జెండా పాతుతాం అనే నినాదంతో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు, ఈ సభ ద్వారా ప్రత్యర్థులకు గట్టి సంకేతాలు ఇవ్వాలని చూస్తున్నా యి. మొత్తానికి, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాలు సిరిసిల్ల కేంద్రంగా ఎలాంటి మలుపులు తిరుగుతాయనేది ఈ నెల 30న జరిగే బహిరంగ సభతో స్పష్టత వచ్చే అవకాశం ఉంది!

# తెలంగాణ లో విద్యార్థులకు చదువుకు కొండంత అండ ఉచిత బస్సు ప్రయాణం

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్రంలోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే వేలాది మంది ఆడపిల్లల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతోంది. పల్లెల నుండి గ్రామీణ ప్రాంతాల దాకా, పట్టణాల నుండి నగరాల వరకు ఉదయాన్నే పుస్తకాల బ్యాగులతో బస్సు ఎక్కే ప్రతీ విద్యార్థిని మోహంలో ఇప్పుడు ఒక కొత్త ధైర్యం, ఆనందం కనిపిస్తోంది. ఈ పథకం కేవలం ఒక రవాణా సదుపాయం మాత్రమే కాకుండా, పేద మరియు దిగువ మధ్యతరగతి కుటుంబాల విద్యార్థినుల ఉన్నత చదువులకు కొండంత అండగా నిలిచింది. గతంలో గ్రామాల నుంచి సమీపంలోని మండల కేంద్రాలకు, పట్టణాల్లోని జూనియర్ కళాశాలలు లేదా డిగ్రీ కాలేజీలకు వెళ్లే విద్యార్థినులు బస్సు పాస్‌లు లేదా రోజూ టికెట్ల కోసం పెద్దమొత్తంలో ఖర్చు చేయాల్సి వచ్చేది. గ్రామీణ ప్రాంతాల నుంచి సమీప పట్టణాలకు వెళ్లే రోజువారీ విద్యార్థినులకు ఛార్జీల రూపంలో నెలకు వెయ్యి నుండి పద్దెనిమిది వందల రూపాయల వరకు ఖర్చయ్యేది. అలాగే దూర ప్రాంతాలకు, నగరం లోపల ప్రయాణించే కాలేజీ విద్యార్థినులకు నెలకు రెండు వేల నుండి రెండు వేల ఐదు వందల రూపాయల వరకు భారమయ్యేది. ఇప్పుడు ఆధార్ కార్డ్ లేదా గుర్తింపు కార్డు చూపించి ఉచితంగా జీరో టికెట్ పొందుతుండటంతో ఈ మొత్తమంతా తల్లిదండ్రుల జేబులోనే భద్రంగా మిగులుతోంది. ఈ లెక్కన ప్రతి విద్యార్థినికి నెలకు రెండు వేల ఐదు వందల రూపాయల వరకు ఆదా అవుతుండగా, సంవత్సరానికి లెక్కగడితే పది వేల నుండి పాతిక వేల రూపాయల వరకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరుతోంది. ఇద్దరు లేదా ముగ్గురు ఆడపిల్లలు ఉన్న పేద కుటుంబాల్లో ఒకప్పుడు రవాణా ఖర్చులు భరించలేక చదువులను మధ్యలోనే ఆపేసిన పరిస్థితులు ఉండేవి. కానీ ఈ ఉచిత ప్రయాణ సదుపాయం అందుబాటులోకి వచ్చిన తర్వాత విద్యార్థినుల హాజరు శాతం గణనీయంగా పెరిగింది. బస్సు ప్రయాణానికి ఆదా అయిన డబ్బును తల్లిదండ్రులు తమ పిల్లల పుస్తకాలు, యూనిఫారాలు, స్పెషల్ కోచింగ్ లేదా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ మెటీరియల్ కోసం ఉపయోగిస్తున్నారు. ఇంటర్మీడియట్‌తో చదువు ఆపేద్దామనుకున్న పల్లెటూరి అమ్మాయిలు కూడా ఇప్పుడు సుదూర ప్రాంతాల్లోని డిగ్రీ, పీజీ కాలేజీలలో చేరేందుకు ధైర్యంగా ముందుకు వస్తున్నారు.

# సర్' వివాదం

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆరోపణలు– ఎన్నికల సంఘం వ్యవహారశైలిపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాల విమర్శలు– ఖర్గే వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన కేంద్ర మంత్రి జేపీ నడ్డా

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్?) అంశం దేశ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల సంఘం పనితీరుపై అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ క్రమంలో ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్?పై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆయన రాజీనామా చేయాలని డిమాండ్? చేస్తూ, సర్?, ఈసీ వ్యవహారంపై కాంగ్రెస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. మరోవైపు కేంద్ర మంత్రి జేపీ నడ్డా ప్రతిపక్ష ఆరోపణలను ఖండిస్తూ, ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు.సర్? వివాదం ఒక్క పార్టీకి సంబంధించిన అంశం కాదని, దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు సంబంధించిన విషయమని ఖర్గే పేర్కొన్నారు. అందుకే కాంగ్రెస్ ఈ అంశాన్ని తీవ్రంగా తీసుకుంటుందని చెప్పారు. సర్? అంశంపై చర్చించేందుకు మంగళవారం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇక జ్ఞానేశ్ కుమార్ బీజేపీ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్నారని, ఆ పార్టీ కార్యకర్తగా మారారని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఆయన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ..

తెలంగాణలో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీ అయినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. సిట్టింగ్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడటంతో ఈ స్థానాన్ని ఖాళీగా గుర్తిస్తూ తెలంగాణ శాసనసభ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. హైకోర్టు తీర్పును అనుసరించి, 2024 ఏప్రిల్ 23వ తేదీ నుంచే ఆయన సభ్యత్వం రద్దయినట్లు ఈ నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్ విజయం సాధించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద ఆయనపై అనర్హత వేటు వేయాలని కోరతూ బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అయితే, ఆ పిటిషన్లను స్పీకర్ తిరస్కరించడంతో వారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన హైకోర్టు డివిజన్ బెంచ్ సెప్టెంబర్ 18న కీలక తీర్పు వెలువరించింది. సాంకేతికంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూనే కాంగ్రెస్ తరఫున లోక్‌సభకు పోటీ చేసిన సమయం నుంచే ఆయనపై అనర్హత వేటు అమల్లోకి వస్తుందని న్యాయస్థానం స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టును ఆశ్రయించినప్పటికీ, అక్కడ కూడా ఆయన పిటిషన్ తిరస్కరణకు గురైంది. దీంతో ఆయన శాసన సభ్యత్వం రద్దు అధికారికంగా ఖరారైంది. ప్రస్తుతం ఆయన మాజీ ఎమ్మెల్యే అయ్యారు. మరోవైపు, త్వరలో జరగనున్న ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తానే మళ్లీ విజయం సాధిస్తానని దానం నాగేందర్ ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వం చేయలేని విధంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా, ఏ ప్రభుత్వం చేయలేని గొప్ప పనిని మన తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చేసి చూపించింది. వందలాది కోట్ల రూపాయల ఖర్చును సైతం లెక్కచేయకుండా, పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఉచిత సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయంతో పేద, మధ్యతరగతి అని తేడా లేకుండా ప్రతి ఇంట్లోనూ మునుపెన్నడూ లేనంతగా సంబరాలు వెల్లివిరుస్తున్నాయి. ప్రజలంతా ముక్తకంఠంతో మళ్ళీ మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. గత పాలకుల హయాంలో రేషన్ షాపుల్లో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినలేక, తక్కువ ధరకు బయట అమ్ముకుని మళ్ళీ కష్టపడి సంపాదించిన డబ్బుతో ఎక్కువ రేటు పెట్టి సన్న బియ్యాన్ని కొనుక్కోవాల్సి వచ్చేది. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల కష్టాలను, వారి ఆత్మగౌరవాన్ని గుర్తించింది. ఎంత బడ్జెట్ భారం పడినా సరే పేదవారికి నాణ్యమైన ఆహారం అందించాలనే దృఢ సంకల్పంతో ఈ ఉచిత సన్న బియ్యం పథకాన్ని అమల్లోకి తెచ్చింది. దేశంలో ఏ ఒక్క రాష్ట్రం కూడా చేయని సాహసాన్ని మన రేవంత్ రెడ్డి సర్కార్ చేసి చూపిస్తోంది. ఈ రోజు రేషన్ దుకాణాల్లో నేరుగా ఉచితంగా సన్న బియ్యం అందడంతో సామాన్యుల ఆర్థిక భారం పూర్తిగా తగ్గి, ప్రతి ఇంటా చిరునవ్వులు నిండాయి. ఒకవైపు సన్న వడ్లు పండించే రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తూ రైతన్నను ఆదుకుంటూనే, మరోవైపు అదే సన్న బియ్యాన్ని కోట్లాది రూపాయల ఖర్చుతో ఉచితంగా పేదలకు అందిస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పాలనలో సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గారికి ప్రజలంతా ప్రశంసల జల్లు కురిపిస్తూ, రాబోయే రోజుల్లో కూడా మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారు.

# రేవంత్‌పై బండి సంజయ్ ఫైర్.. దేవుళ్లను కూడా విభజిస్తారా?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసం దేవుళ్లను కూడా విభజించే నీచమైన ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. రాముడు, శివుడి మధ్య రాజకీయ విభజన రేఖలు గీస్తూ, ఉత్తర, దక్షిణ భారత దేవుళ్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. "కులాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు దేవుళ్ల మధ్య కూడా విభేదాలు సృష్టిస్తూ కొత్త హాలాహలాన్ని తయారు చేస్తోంది" అని బండి సంజయ్ విమర్శించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ, దక్షిణ అయోధ్యగా పిలవబడే భద్రాచలం ఉన్న తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డికి ఈ విషయం తెలియదా అని ప్రశ్నించారు. "మీరు ప్రాతినిధ్యం వహిస్తున్న మహబూబ్‌నగర్‌లోనే హరిహర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన మన్యంకొండ ఉంది. శివుడు, విష్ణువుల ఐక్యతకు ప్రతీక అయిన ఆ క్షేత్రం గురించి మీకు తెలియదా?" అని నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ కాశీ విశ్వనాథుడైన శివుడికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న మొట్టమొదటి ప్రధాని కూడా ఆయనేనని బండి సంజయ్ గుర్తుచేశారు. "ఎన్నికల సమయంలో దేవుళ్లపై ప్రమాణాలు చేసి ఓట్లు అడిగిన మీరు, ఇప్పుడు అదే ప్రజలను విభజించడానికి దేవుళ్లకు కులం, ప్రాంతం అంటగడుతున్నారు.

# కుడిసిలగూడెంలో అంగన్వాడీ నూతన భవనం ప్రారంభం





**-గర్భిణులు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన**

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 28

దమ్మపేట: మండల పరిధిలోని కుడిసిలగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని సోమవారం అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించి విద్యాభ్యాసానికి శ్రీకారం చుట్టారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, దాని ప్రాధాన్యతపై సిబ్బంది అవగాహన కల్పించారు. చిన్నారుల ఆరోగ్యం, ఎదుగుదల కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సమగ్ర శిశు అభివృద్ధి పథకం అధికారులు, సర్పంచులు, మండల సిబ్బంది, పట్వారిగూడెం పర్యవేక్షకురాలు విజయలక్ష్మి, నాగుపల్లి--నాచారం పర్యవేక్షకులు, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంస్కార్ విద్యాలయంలో వృక్ష రక్షాబంధన్

పెద్ద శంకరంపేట్ మెదక్ జిల్లా తెలంగాణ పత్రిక
తేదీ 28/09/2026..





పెద్ద శంకరంపేట్.. ప్రకృతి వందన్ సంకల్ప దివస్ సందర్భంగా పెద్ద శంకరంపేట లోని సంస్కార్ విద్యాలయంలో విద్యార్థులు సోమవారం వృక్ష రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి వృక్షాలకు మంగళ హారతులతో ప్రత్యేక పూజలు చేయడంతో పాటు.. కంకణాలు కట్టారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించుకోవాలని పలువురు పేర్కొన్నారు. ప్రకృతి కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలన్నారు. నీటిని పొదుపుగా వాడాలని. మొక్కలు నాటాలని. ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా తగ్గించాలని వివరించారు. పాఠశాల ఎస్ జి సి ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రకృతి సంకల్ప దివస్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సీతారామారావు. ప్రిన్సిపల్ కవిత. ఎస్ జి సి ఇంచార్జ్ హైమావతి.. జిల్లా పర్యావరణ ప్రముఖ రవి వర్మ. ఖండ పర్యావరణ ప్రముఖ శైలేష్. సతీష్ గౌడ్ సంతోష్ కుమార్ యశోధర్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

# దమ్మపేట మండలంలో రూ.84 లక్షల అభివృద్ధి పనులు







**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

దమ్మపేట, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ దమ్మపేట మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శ్రీకారం చుట్టారు. మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు రూ.84 లక్షల వ్యయంతో చేపట్టనున్న, పూర్తయిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి సమస్యలపై ఆరా మొండివర్రె గ్రామంలో నిర్వహించిన 'హలో శుభోదయం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రూ.42 లక్షల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జగ్గారం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనం, రూ.10 లక్షలతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవనానికి శంకుస్థాపన చేశారు. అదే గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభించారు. కొడిసెలగూడెం గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని, నాయుడుపేట పంచాయతీ పరిధిలోని తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. పట్వారిగూడెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. చదువుతో పాటు క్రీడలకూ ప్రాధాన్యత అనంతరం మందలపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయంలో నిర్వహించిన అశ్వారావుపేట జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, పోటీతత్వాన్ని పెంచుతాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# లిభూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర స్థాయి క్రీడా ఉత్సవాలు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక): సెప్టెంబర్ 28



భూపాలపల్లి జిల్లా క్రీడా అధికారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి క్రీడా ఉత్సవాలను భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, విద్యార్థులను పరిచయం చేసుకుని, వారితో కలిసి కబడ్డీ ఆడి ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "విద్యకు ప్రజా ప్రభుత్వం ఎంత ప్రాధాన్యత ఇస్తుందో, క్రీడలకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.క్రీడల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వం ఉద్యోగాలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తోంది. ఉదాహరణ కి బోల్లికుంట గ్రామానికి చెందిన ప్రతిభావంతురాలికి ఎక్సైజ్ శాఖలో ఉద్యోగంతో పాటు ఇల్లు కూడా కల్పించడం ఇందుకు నిదర్శనం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తోంది అని చెప్పారు. భూపాలపల్లి క్రీడాకారులు మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, వారు పుట్టిన ఊరికి, చదివిన పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకుని రావాలి అని చెప్పారు భూపాలపల్లిలో క్రీడలకు అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాం." అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అధికారి, సంబంధిత అధికారులు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాకారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యయు లకు ఘన సన్మాన కార్యక్రమం



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలంలోని ప్రాథమిక కొన్నత పాఠశాలల్లో విశేష సేవలందిస్తూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురు ఉపాధ్యాయులను 29 మంగళవారం ఘనంగా సన్మానించానున్నారని .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కాసిరేడ్డి నారాయణ రెడ్డి కార్యక్రమందాత లింగారావుపల్లి సర్పంచ్ శతాబ్ది టౌన్షిప్ అధినేత తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్న నున్నారని ప్రాథమికొన్నత ఉపాధ్యాయు ని ఉపాధ్యయులు ప్రవేయిట్ పాఠశాలల యాజమాన్యం దేవకి ఫంక్షన్ హాల్ లో జరిగే సన్మాన కార్యక్రమానికి హాజరు కాగలరని మండల విద్యాధికారి చంప్ల నాయక్ ఒక ప్రకటనలో కోరారు.

# శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడి హుండీ డబ్బులు లెక్కింపు



తానూర్:28సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని భోసి గ్రామంలో శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడు 11 రోజులు పూజలందుకున్నాడు భక్తులు శ్రీవర సిద్ధి కర్ర వినాయకుని దర్శించుకుని వెండి బంగారం కానుకలు సమర్పించారు హుండీ ని ఆలయ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, వీడిసి సభ్యులు, గ్రామస్తులు సోమవారం లెక్కించారు.రూ.1,75,905 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శిగా పవార్ భీంరావ్



తానూర్:28సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ పార్టీ ఎస్సి జిల్లా కార్యదర్శిగా తానూర్ కు చెందిన పవార్ భీంరావ్ నియమితులయ్యారు ఈ సందర్భంగా సోమవారం మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డిగారికి, జిల్లా కమిటీ సభ్యులకు,పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బామ్నీ రాజన్న, మాజీ ఎంపీటీసీలు లచ్చన్న, పోశెట్టి, మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి, బామ్ని ఉప సర్పంచ్ గంగాధర్, ఆసం మాధవ్, గైక్వాడ్ సాయినాథ్, గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఎంజీ కాలనీ తండాలో వినాయకుడి లడ్డూ వేలం

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 28):



వెల్దండ మండలం ఎంజీ కాలనీ తండా గ్రామపంచాయతీ పరిధిలో వినాయకుడి లడ్డూ వేలం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ వేలంలో మూడావత్ శ్రీకాంత్, రాములు కలిసి వినాయకుడి లడ్డూను రూ.50,101కు దక్కించుకున్నారు.వినాయకుడి లడ్డూను దక్కించుకున్న శ్రీకాంత్, రాములును గ్రామ పెద్దలు అభినందించారు. గ్రామంలో ఐక్యత, భక్తిభావాలను పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ మండల ఉపాధ్యక్షుడు రఘునాయక్, గ్రామ సర్పంచ్ దస్లి రాందాస్, అనిల్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చాలలో కవి గుర్రం జాషువా జయంతి




తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 28):

ప్రముఖ కవి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులకు జాషువా పాటలు, పద్యాల పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సి.హెచ్. వెంకట రమణ మాట్లాడుతూ.. గుర్రం జాషువా సాహితీ జగత్తులో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయన సాహిత్యం బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిందని కొనియాడారు. విద్యార్థులు జాషువా సాహిత్యాన్ని అధ్యయనం చేసి ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత, తెలుగు పండితులు నారాయణ గౌడ్, నరసింహ గౌడ్, పాండు దాసు, మహేష్, రాజశ్రీ, కంప్యూటర్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన దువ్వాసి సన్యాకు అభినందనలు



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన దువ్వాసి అంజయ్యకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు వారి కుమార్తె సన్యా ఎంబీబీఎస్ లో సీటు సాధించిన సందర్భంగా శాలువాతో సత్కరించి చదువు కోసం 10000 పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అదే విధంగా నాయకులు నాగుల నాయక్ 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు సన్యాకు అభినందనలు తెలియజేస్తూ ఆమె విద్య వైద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్టా రాము రెడ్డి వైస్ ఎంపీపీ అనిల్ కుమార్ మాజీ అధ్యక్షులు జోగయ్య మాజీ ఉపసర్పంచ్ నిరంజన్ మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ మాజీ సర్పంచి బాలు లక్ష్మణ్ మాధవరెడ్డి మాజీ సర్పంచ్ అంజి నాయక్ బీసీ సెల్ అధ్యక్షుడు మాజీ ఉప సర్పంచ్ నరసింహ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగయ్య ఉపసర్పంచ్ రాజు వెంకటయ్య వెంకటయ్య పోలే అశోక్ వార్డు సభ్యులు సునీత ఆనందు వెంకటయ్య బాలరాజు శ్రీనివాస్ గౌడ్ రవికుమార్ నరసింహ మహేష్ బాబురావు గణేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## యంగంపల్లిలో రికార్డు ధర పలికిన లడ్డూ వేలం



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 28):

యంగంపల్లి గ్రామంలో ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన లడ్డూ వేలం కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. వేలంలో లడ్డూలకు భారీ ధరలు పలికాయి. మొదటి లడ్డూను శ్రీ తలసాని లక్ష్మారెడ్డి సన్స్ రూ.2,01,116కు దక్కించుకున్నారు. రెండో లడ్డూను శ్రీ కలివేట్ల చంద్రయ్య రూ.1,00,116కు సొంతం చేసుకున్నారు. మొత్తం రెండు లడ్డూలకు రూ.3,01,232 ధర పలికింది. ఈ సందర్భంగా లడ్డూ వేలంలో పాల్గొని లడ్డూలను దక్కించుకున్న వారికి ఆదర్శ యువజన సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ప్రసిద్ధ తాపేశ్వరం దేవాలయం నుంచి లడ్డూలను తెప్పించిన యద్మ నాగిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ చైర్మన్ శ్రీ లంకల సతేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆదర్శ యువజన సంఘం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి తీరు దేశానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదం







**-మోడీ, అమిత్ షా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్..**
**-సర్ తో 13 కోట్ల ఓట్లు తొలగింపు..**
**-అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న బిజెపి..**
**-రాజ్యాంగాన్ని దిక్కరిస్తున్న ఏక సభ్య ఎన్నికల కమీషనర్**
**-ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి..**
**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ నిరసన కార్యక్రమం**
**-పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..**

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక)

ప్రధాని మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షా రాజ్యాంగ వ్యవస్థలను నియంత్రిస్తున్నారని, సిఇసి జ్ఞానేశ్ కుమార్ వారి కనుసన్నల్లో పనిచేసి 13 కోట్ల మంది ఓట్లను తొలగించారని, ప్రజాస్వామ్యానికి, దేశానికి ప్రమాదమని పేర్కొన్నారు. ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు ఎన్నికల కమిషన్ తీరుకు నిరసనగా సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో వారి దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. గతంలో పలుమార్లు అడ్డదారుల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి సర్ ప్రోగ్రాం పేరిట తమకు అనుకూలంగా లేని ప్రాంతాల్లో ఓట్ల తొలగింపుకు కుట్ర చేస్తుందని అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ విషయమై ఎన్నికల కమిషన్ తీరును ఎన్నోసార్లు గతంలో నుండి ప్రస్తావించినప్పటికీ కమిషన్ పనితీరులో మార్పు రాలేదని అన్నారు. స్వయంగా ఎన్నికల చీఫ్ కమిషనర్ వ్యవహార శైలి గురించి తోటి కమిషనర్లు వెల్లడించడంతో రాహుల్ గాంధీ గారి విమర్శలు నిజమైనవని దేశం గుర్తించిందన్నారు. ఎన్నికల చీఫ్ కమిషనర్ చర్యల వల్ల దేశంలో 13 కోట్ల ఓట్లు గల్లంతు అయ్యే పరిస్థితి నెలకొందని ప్రభుత్వ విప్ విజయరమణ రావు విమర్శించారు. ఎన్నికల చీఫ్ కమిషనర్ ఇప్పటికైన విధుల నుండి తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థ అయి ఉండి బిజెపి అగ్రనేతల అడుగులకు మడుగులు ఒత్తడం దేశ చరిత్రలో ఇది తొలిసారి అని, దేశ ప్రజలంతా ఆయన చేష్టలను అసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులు, ప్రతిపక్షాలు అంతా గళం విప్పాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కూడా సర్ ప్రోగ్రాంపై చీఫ్ కమిషనర్ వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతిని ప్రభుత్వ విప్ విజయరమణ రావు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతులపై స్పష్టత లేని పాఠశాలపై విచారణకు డిమాండ్

**-విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలి: అకుల సతీష్**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 28:

సూరారం పాండు బస్తీలో నిర్వహిస్తున్న ఏవీ మోడల్ స్కూల్‌కు సంబంధించిన అనుమతులు, గుర్తింపు, నిర్వహణ అంశాలపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనల ఉల్లంఘన ఉన్నట్లు తేలితే తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరికి ఫిర్యాదు చేసినట్లు అకుల సతీష్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విద్యాశాఖ అధికారులు ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించాలని ఆయన కోరారు. ఫిర్యాదుపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అకుల సతీష్ తెలిపారు. ఫిర్యాదును జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో)కు పంపించి, వెంటనే పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించినట్లు పేర్కొన్నారు.

**-గుర్తింపు లేకుంటే కటిన చర్యలు...తీసుకోవాలి**

పాఠశాలకు చెల్లుబాటు అయ్యే ప్రభుత్వ అనుమతి, గుర్తింపు ఉన్నాయా? లేదా? అనే అంశంపై విద్యాశాఖ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నిర్వహిస్తున్నట్లు విచారణలో తేలితే, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు బాధ్యులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్



చేశారు. అనుమతులు, గుర్తింపు విషయంలో స్పష్టత లేకపోవడం వల్ల ప్రస్తుతం అక్కడ చదువుతున్న విద్యార్థుల విద్యా సంవత్సరం, భవిష్యత్తు దెబ్బతినకూడదని అన్నారు. అవసరమైతే విద్యార్థులను సమీపంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చేర్పించి వారి చదువులు నిరాటంకంగా కొనసాగేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు టీసీలు, విద్యా రికార్డులు, బోర్డు రిజిస్ట్రేషన్, పదో తరగతి (ఎస్ఎస్‌సీ) పరీక్షల నమోదు తదితర అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**-మహిళా ఉపాధ్యాయురాలి అంశంపైనా విచారణ జరపాలి**

పాఠశాలలో పనిచేస్తున్న ఓ మహిళా ఉపాధ్యాయురాలితో అనుచితంగా ప్రవర్తించారనే ఆరోపణలు, ఆమె బంధువులపై దాడి జరిగినట్లు వచ్చిన ఆరోపణలపైనా సమగ్ర విచారణ జరపాలని అకుల సతీష్ కోరారు. ఈ ఘటనకు సంబంధించి సూరారం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తమకు సమాచారం ఉందని తెలిపారు. మహిళా ఉపాధ్యాయురాలి విషయంలో వచ్చిన ఆరోపణలపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని కోరారు. ఈ అంశంపై డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో పాటు తెలంగాణ మహిళా కమిషన్‌ను కూడా ఆశ్రయించి చర్యలు కోరనున్నట్లు తెలిపారు.

**-తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి..**

పిల్లలను పాఠశాలలో చేర్పించే ముందు ఆ విద్యాసంస్థకు ప్రభుత్వ గుర్తింపు, చెల్లుబాటు అయ్యే అనుమతులు, విద్యాశాఖకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఉన్నాయా? లేదా? అనే విషయాలను తల్లిదండ్రులు నిర్ధారించుకోవాలని అకుల సతీష్ సూచించారు. యాజమాన్యం ఇచ్చే హామీలపై మాత్రమే ఆధారపడకుండా, సంబంధిత విద్యాశాఖ అధికారుల ద్వారా గుర్తింపు వివరాలను ధ్రువీకరించుకున్న తర్వాతే పిల్లలకు ప్రవేశాలు కల్పించాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన ఈ అంశంలో అధికారులు జాప్యం చేయకుండా సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించి, నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జైశంకర్ గౌడ్, కంది శ్రీరాములు, జి. శ్రీనివాస్, అంగడి మల్లేష్, యాదగిరి యాదవ్, వనమాల, నాగరాజ్ గౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక:

వెల్దండ మండలం చౌదర్ పల్లి గ్రామపంచాయతీకి చెందిన దండు రాములయ్య గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అలాగే నాగులు నాయక్ సైతం 5000 ఆర్థిక సాయం అందించారు ఈ కార్యక్రమంలో వెల్దండ మండల్ బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పుట్టా రామ్ రెడ్డి మాజీ ఎంపీపీ అనిల్ కుమార్ మాజీ అధ్యక్షులు జోగయ్య మాజీ ఉప సర్పంచ్ నిరంజన్ మాజీ ఎంపీటీసీ జ్యోతి నిరంజన్ మాజీ సర్పంచ్ బాలు లక్ష్మయ్య మాధవరెడ్డి మాజీ సర్పంచ్ అంజి నాయక్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మాజీ ఉప సర్పంచ్ నరసింహ ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగయ్య ఉప సర్పంచ్ రాజు సీనియర్ నాయకులు ప్రసాద్ వెంకటయ్య పోలే అశోక్ వార్డు సభ్యులు సునీత ఆనందు వెంకటయ్య బాలరాజు శ్రీనివాస్ గౌడ్ రవి కుమార్ నరసింహ మహేష్ బాబురావు గణేష్ శీను తదితరులు పాల్గొన్నారు

## రైతులకు పంట నష్టపరిహారం చెల్లించాలి

**-బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గుండోజు గంగాధర్ ...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 28):



ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే పంట నష్టపరిహారం అందించాలని బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు గుండోజు గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సరైన వర్షాలు లేకపోవడంతో పత్తి, మొక్కజొన్న, కంది, జొన్న తదితర పంటలు మధ్యలోనే ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు.

రైతులు పెట్టిన పెట్టుబడులు తిరిగి రాక నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. వర్షపాతం తక్కువగా నమోదైన జిల్లాలను ప్రభుత్వం వెంటనే గుర్తించి, పంట నష్టాన్ని అధికారులతో సమగ్రంగా అంచనా వేయించి అర్హులైన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని గంగాధర్ కోరారు. రాష్ట్రంలో ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఉన్నట్లు తెలంగాణ ప్రభుత్వ అధికారిక సమాచారం కూడా పేర్కొంటోంది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలుపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ పథకం ద్వారా పంట నష్టాలకు బీమా రక్షణ లభించే అవకాశం ఉందని, రైతులకు అందుబాటులో ఉన్న పంట బీమా వ్యవస్థను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ అధికారిక పోర్టల్‌లో పంట నష్టం నివేదన, బీమా దావాలకు సంబంధించిన సేవలు అందుబాటులో ఉన్నాయి. దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నందున రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని గుండోజు గంగాధర్ విజ్ఞప్తి చేశారు.

## వీధి కుక్కల సంతానోత్పత్తికి అడ్డుకట్ట వేసి గ్రామ ప్రజలను కాపాడాలని ప్రజావాణిలో దరఖాస్తు

తెలంగాణ పత్రిక /ఓదెల (సెప్టెంబర్ 28):

వీధి కుక్కల సంతాన ఉత్పత్తికి అడ్డుకట్ట వేసి గ్రామ ప్రజలను రక్షించాలని శనివారం ప్రజావాణిలో నోడల్ అధికారికి దరఖాస్తు చేసిన కొలనూరు మాజీ ఎంపీటీసీ దొడ్డే శంకర్ ఈ సందర్భంగా శంకర్ మీడియాతో మాట్లాడుతూ కొలనురు గ్రామంలో రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల వల్ల గ్రామ ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని భయం గుప్పెట్లో బతకడం ఇబ్బందికరమైన వాతావరణ ఏర్పడుతుందని గ్రామావీధి కుక్కల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు అని గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు రోడ్లపైకి వచ్చి వాహనదారులను వెంబడించడం, చిన్నారులు,




వృద్ధులపై దాడులకు పాల్పడటం వంటి ఘటనలు భయాందోళనకు గురిచేస్తున్నాయి. వీధి కుక్కల సంతానోత్పత్తిని నియంత్రించేందుకు ప్రభుత్వం గ్రామపంచాయతీ చట్టం 2018 సెక్షన్ 52 హెచ్ మరియు వి చట్టం అమలుపరిచి జంతు జనన నియంత్రణ ఏ బి సి కార్యక్రమం అమలు చేస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో చర్యలు నామమాత్రంగానే ఉన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. కుక్కల సంఖ్య పెరుగుతున్న కొద్దీ సమస్య తీవ్రతరం అవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని కుక్కలు పెరిగిన తర్వాత తరిమే చర్యల కంటే ముందుగానే సంతానోత్పత్తిని నియంత్రించే చర్యలు చేపట్టాలని . ముఖ్యంగా పాఠశాలలు, ఆసుపత్రులు, మార్కెట్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రజలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇకనైనా అధికారులు కళ్లు తెరిచి వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని పేర్కొన్నారు

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

-ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్. బి శ్రీరాములు

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక )

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుకలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.రామగుండం నగరం కేసిఆర్ కాలనీ కు చెందిన యం.డి.అహ్మోదొద్దిన్ తాను వికలాంగుడినని, బి.కాం పూర్తి చేశానని, తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధి సోసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి పట్టణానికి చెందిన అజిమా బేగం తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు



చేసుకోగా పీడీ హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం ఐతరాజు పల్లె గ్రామానికి చెందిన దాసరి రాజారెడ్డి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 290 , 291 లోని 8 గుంటల భూమి సాదా బైనామ ద్వారా కొనుగోలు చేశామని తమకు పట్టా చేయాలను కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ అధికారి పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.పాలకుర్తి మండలానికి చెందిన మాదాసు అమృత తమకు సంబంధించిన షెడ్డును ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయానికి ఉపయోగించుకుని



సెప్టెంబర్ నెలలో కొత్త కార్యాలయం ఓపెన్ చేసుకోవడం జరిగిందని అన్నారు. పాలకుర్తి తహసిల్దార్ కార్యాలయం వినియోగించుకోవడం కోసం తమకు ఎటువంటి కిరాయి 72590/- , కరెంట్ బిల్లు 2,69,547/- చెల్లించలేదని వీటిని ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పాలకుర్తి కి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్, సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల పనులను వేగవంతం చేయాలి





-పుష్కర ఘాట్ల అభివృద్ధి, గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలి

-పుష్కరాల కోసం అవసరమైన భూసేకరణను వేగవంతంగా పూర్తి చేయాలి

-మంథనిలో పుష్కరాల పనులు, భూసేకరణ అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్28 ( తెలంగాణ పత్రిక )

మంథని పట్టణంలో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టనున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు.సోమవారం మంథనిలో జిల్లా కలెక్టర్ పర్యటించి గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణ పనులు, గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు, పుష్కరాల కోసం చేపట్టాల్సిన భూసేకరణ తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో సంబంధిత అధికారులు, రైతులతో పుష్కరాల అవసరాలకు సంబంధించిన ఎండోమెంట్, ఇరిగేషన్ భూసేకరణ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని మంథనిలో అవసరమైన అభివృద్ధి పనులను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. పుష్కరాల కోసం అవసరమైన భూమిని త్వరితగతిన సేకరించి, పెండింగ్‌లో ఉన్న భూసేకరణ అంశాలను నిబంధనల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.భూసేకరణకు సంబంధించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులకు నిబంధనల ప్రకారం పరిహారం అందేలా చర్యలు తీసుకుంటూనే, పుష్కరాల పనులకు అవసరమైన భూమిని సకాలంలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఎండోమెంట్, ఇరిగేషన్ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.

**పుష్కర ఘాట్ల అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలి**

గోదావరి పుష్కర ఘాట్ల అభివృద్ధికి సంబంధించిన పనులను త్వరగా ప్రారంభించేలా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఘాట్ల వద్ద భక్తులకు అవసరమైన మౌలిక వసతులు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు, పార్కింగ్ తదితర సౌకర్యాలను ముందుగానే ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.పుష్కరాల సమయంలో పెద్ద సంఖ్యలో భక్తులు గోదావరి తీరానికి వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల రాకపోకలకు అనుగుణంగా ఘాట్ల అభివృద్ధి, రహదారుల అనుసంధానం, వాహనాల పార్కింగ్, భద్రత తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.

**గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలి**

మంథనిలోని గౌతమేశ్వర ఆలయ పునర్నిర్మాణ పనులను కూడా త్వరగా ప్రారంభించి, అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎండోమెంట్ శాఖ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు, భూసేకరణకు సంబంధించిన అంశాలను వెంటనే పరిష్కరించి పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.పుష్కరాల పనులకు సంబంధించి వివిధ శాఖల మధ్య సమన్వయం పెంచి, ప్రతి పనికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని ఆదేశించారు.

**మల్లెపల్లి బాలుర డిగ్రీ కళాశాలలో అన్ని వసతులు కల్పించాలి**

మల్లెపల్లి బాలుర డిగ్రీ కళాశాలను స్థానిక బాలుర పాఠశాల ఆవరణలోకి మార్చిన నేపథ్యంలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తరగతి గదులు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఫర్నిచర్ తదితర అవసరాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అనుకూలమైన వాతావరణం కల్పించేలా అవసరమైన వసతులను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో ఆర్డీవో, సురేష్ మున్సిపల్ కమిషనర్ మనోహర్, తాసిల్దార్ ఆరిఫోద్దిన్, సంబంధిత శాఖల అధికారులు, ఆర్డీఓ కార్యాలయ అధికారులు, ఎండోమెంట్, ఇరిగేషన్ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట మండలంలో అధ్వాన్నంగా రోడ్లు - కలెక్టరేట్ లో వినతి




ఇల్లంతకుంట, సెప్టెంబర్ 29 తెలంగాణ పత్రిక




ఇల్లంతకుంట మండలంలో రోడ్ల దుస్థితిపై కాంగ్రెస్ ప్రభుత్వం, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ పట్టించుకోవడం లేదని ఆరోపిస్తూ అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు పాదయాత్ర నిర్వహించారు.నిన్న ఇల్లంతకుంట బస్టాండ్ నుండి వెల్దిపూర్ వరకు మొదటి రోజు పాదయాత్ర చేయగా, సోమవారం వల్లంపట్ల గ్రామంలోని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం నుండి ప్రారంభించి ఒగులాపూర్ మీదుగా సిరిసిల్ల వరకు కొనసాగించారు.అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు సావనపల్లి రాకేష్ మాట్లాడుతూ.. ఇల్లంతకుంట నుండి అనంతారం మీదుగా రహీంఖాన్ పేట, వెల్దిపూర్, గూడెంపల్లె, వల్లంపట్ల, ఒగులాపూర్ గ్రామాల మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్లే రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు.అలాగే అనంతారం బ్రిడ్జి, ఒగులాపూర్ కెనాల్ బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు సురక్షితమైన బస్సు రవాణా సౌకర్యం కల్పించాలని, ఇల్లంతకుంట నుండి వెంకట్రావుపల్లె మీదుగా సోమారంపేట, రేపాక నుండి బెజ్జంకి వరకు రోడ్ల మరమ్మతులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఏనుగుల లింగన్న, సీపీఐ మండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి, నాయకులు కమటం తిరుపతి, బత్తిని భూమేష్ గౌడ్, న్యాత అశోక్, గరిగే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పాదయాత్రకు మాజీ సర్పంచ్ మ్యాకల శ్రీనివాస్ యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడు గజభీంకార్ ఎల్లోజీ, ప్రయాణికులు, యువకులు సంఘీభావం తెలిపారు.

## ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

-అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:( తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 28

జయశంకర్ భూపాలపల్లి సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై మొత్తం 81 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం చేయకుండా వారంలోగా పూర్తి చేసి, తీసుకున్న చర్యల వివరాలను సంబంధిత పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి అర్జీని ప్రాధాన్యంగా పరిగణించి, సమస్య పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందజేత

కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక



గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఇద్దరు నీరు పేద విద్యార్థులకు ఎంబీబీఎస్ లో సీటు సాధించిన విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన బోరిగే అరుణ్ కుమార్ కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన మల్లేశ్వరి నాయక్ ఒక్కొక్కరికి 15000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్ అజిలాపూర్ గ్రామ సర్పంచ్ రమేష్ గౌడ్ అంతర మాజీ సర్పంచ్ రాములు ఆర్య నాయక్ తండా సర్పంచ్ శిరీష కృష్ణ నాయక్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ పాండు నాయక్ బి ఆర్ ఎస్ వి నాయకులు దార మోని గణేష్ నరేష్ గౌడ్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ద్వారానే సమస్యలు పరిష్కారం

-ఎంపీడీవో లవ కుమార్




ముధోల్:28సెప్టెంబర్(తెలంగాణ పత్రిక):

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ముధోల్ ఎంపీడీవో లవ కుమార్ అన్నారు. సోమవారం ప్రజావాణిలో ముధోల్, విట్టోలి గ్రామస్తులు విట్టోలి గుట్ట పైన ఉన్న దత్తాత్రేయ మందిరానికి భక్తులు లేగ దూడలతో మొక్కలను చెల్లించుకుంటున్నారన్నారు.వాటి నిర్వహణకు గోశాల కోసం శాశ్వత షెడ్డును మంజూరు చేయాలని దరఖాస్తును అధికారులకు అంద జేశారు. అదేవిధంగా భూ సమస్య లు, పింఛన్లు,రేషన్ కార్డులు, ఇళ్ల స్థలా లు, పారిశుద్ధ్యం, తాగునీ రు, విద్యుత్ తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు సమర్పించారు. మం డల కేంద్రంతోపాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు రాతపూర్వ కంగా సమస్యలపై ఫిర్యాదు చేసిన ట్లయితే పరిశీలించి పరిష్కారమవు తుందన్నారు. ప్రతి సోమవారం నిర్వహించి ప్రజావాణి కార్యక్రమా న్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు.ఈ కార్యక్ర మంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల వెంకటేష్‌ను కలసిన తర్నికల్ తండా గ్రామస్తులు



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

ఈరోజు తర్నికల్ తండా సర్పంచ్ లచ్చి రామ్ నాయక్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ను కలవడం జరిగింది వారి గ్రామంలో నిర్మిస్తున్న దేవాలయానికి సహకరించాలని కోరడంతో వెంటనే మీ గ్రామ దేవాలయానికి సహాయ సహకారాలు అందిస్తామని గ్రామ ప్రజలకు తెలపడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమల నాయక్ గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గుణ నాయక్ యువత అధ్యక్షులు శీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హంగార్గ జిపి కి ట్యాబ్ అందజేత

-దాత సుభాష్ గుప్త



పోతంగల్ తెలంగాణ పత్రిక 28:

పోతంగల్ మండలంలోని హంగార్గ గ్రామపంచాయతీకి 50 వేల రూపాయల విలువ గల ట్యాబ్ ను హంగార్గ గ్రామానికి చెందిన సుభాష్ గుప్తా విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ.... హైదరాబాదులో బ్యాంక్ ఉద్యోగం చేస్తూ 20 సంవత్సరాలుగా అంధుల కోసం సొంతంగా ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ ట్యాబ్ అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అతని స్వగ్రామానికి ఆయన వంతుగా సహాయ సాకారాలు అందిస్తూ సొంత గ్రామం పై ఉన్న ప్రేమ ఆప్యాయతను చూపిస్తున్నారన్నారు. మీరు అందిస్తున్న ఆధార అభిమానాన్ని గ్రామ నాయకులు గ్రామ ప్రజలు ఏనాటికి మరువలేమని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞత ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉదయ్ భాస్కర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గంగారం పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ది ప్యారడైజ్ సినిమా వీక్షించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

-కేసీఆర్ ఫామ్ హౌస్ లో కాదు ప్రజల గుండెల్లో ఉన్నారు

-మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 28

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలోని ఆనంద్ థియేటర్‌లో ప్రదర్శితమవుతున్న ది ప్యారడైజ్ సినిమాను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో కలిసి సినిమా వీక్షిస్తూ ఆయన సరదాగా గడిపారు. సినిమాలో కేసీఆర్



క్యారెక్టర్ తెరపై కనిపించిన సమయంలో ఆయా షేర్.. అంటూ ప్రేక్షకులు, అభిమానులు పెద్ద ఎత్తున కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా గండ్ర మాట్లాడుతూ... కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో లేరు,ప్రజల గుండెల్లో ఉన్నారు. కేసీఆర్ పై ప్రజలకు, తెలంగాణ సమాజానికి ఉన్న అభిమానం ఏ స్థాయిలో ఉందో థియేటర్‌లో వినిపించిన కేరింతలే చెబుతున్నాయన్నారు. కేసీఆర్ పాత్ర తెరపై కనిపించినప్పుడు ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన చూస్తే ఆయన పట్ల ప్రజల్లో ఉన్న అనుబంధం, అభిమానం,ఈ మూడేండ్ల కాంగ్రెస్ పాలనపై ప్రజలకు ఏర్పడ్డ అవిశ్వాసం మరోసారి స్పష్టంగా తెలియజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటుకు గురైన ఆరు నెలల పసికందు సమయానికి వైద్యం అందక మృతి

-బైక్ మీద 10 కిలోమీటర్ల ప్రయాణం,ప్రైవేటు ఆసుపత్రి నిరాకరణ, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే పెద్దాసుపత్రి వెళ్లాలన్నారు.

-108 అంబులెన్స్ మీద వచ్చిన అసత్య వార్త.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 28:

ములుగు జిల్లా తాడ్వాయి మండలం వెంగలపూర్ గ్రామానికి చెందిన ఈక స్వప్న,తిరుపతి దంపతులు ఇటీవలే నూతన గృహ నిర్మాణానికి ఉన్న పాత ఇంటిని తొలగించి దాని స్థానంలో నూతన గృహాన్ని నిలిపేందుకు నిర్మాణం చేపడుతున్నారు,అప్పటి వరకు తాత్కలికంగా ఉండేందుకు ఒక చిన్న గుడిశను వేసుకొని అందులో నివాసం ఉంటున్నారు,ఆదివారం ఉదయం స్వప్న తన ఆరు నెలలు బాబు,రెండేళ్ల కూతురితో నిద్రిస్తుండగా ఒక విష సర్పం మంచ మీదకు ఎక్కి పసి కందుకుని కాటేసింది,అంతలోనే నిద్రలోంచి తీసుకొని చూడగా పాము వెళ్తుండగా చూసిన తల్లి భయంతో కేకలు వేసి వెళ్ళి చూడగా పాము కాటేసిన ఆనవాళ్ళు కనిపించగా వెంటనే ద్విచక్ర వాహనం మీద పసర గ్రామంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లగా ఆసుపత్రి వారు నిరాకరణ చేశారు,వెంటనే అది బైక్ మీద గోవిందరావుపేట ప్రాథమిక వైద్యశాలకు తీసుకెళ్లగా సిబ్బంది వెంటనే ములుగు తీసుకెళ్లండి అని సూచించగా అప్పటికే అపార్మారక స్థితిలో ఉన్న బాబు ను చూసి వెంటనే 108 కి కాల్ చేసి సంచారం ఇవ్వగా వెంటనే పది నిమిషాల్లో



బాధితుని వద్దకు చేరుకున్న అంబులెన్స్ సిబ్బంది బాలుడి అపస్మారక స్థితిని గమనించి, వెంటనే సి పి ఆర్ ప్రక్రియ చేస్తూ వేగంగా ములుగు జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేశారు.

-ఇది ఓ వార్త పేపర్లో వచ్చిన అసత్య ప్రచారం

జిల్లా 108 ఆపరేషన్ మేనేజర్ రాజు కుమారు

సెప్టెంబర్ 27 ఆదివారం రోజున గోవిందరావుపేట ప్రాథమిక వైద్యశాల దగ్గర నుండి ఆరు నెలల పసికందు కి పాము కాటు వేసింది అని అని అంబులెన్స్ కి సంచారం అందిన వెంటనే పసర గ్రామం వద్ద విధుల్లో ఉన్న మా సిబ్బంది 108 కి సమాచారం వచ్చిన 10 నిమిషాల్లో బాధితుని వద్దకు చేరుకున్నారు. కానీ ఆంధ్రజ్యోతి పత్రికల వచ్చిన వార్తలో అంబులెన్స్ సమయానికి రాకపోవడం వలనే బాబు చనిపోయాడు అని తప్పుడు వార్తను రాశారు. వివరాల్లోకి వెళ్తే ఈ విషయాన్ని బాధితుని తరుపున నుండి 108 కి కాల్ చేసిన వ్యక్తిని మేము సంప్రదించగా మేము మొదటగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్ళాము,ఆ తర్వాతా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లిన తర్వాత వారు ములుగు జిల్లా ఆసుపత్రికి వెళ్ళమని అనగా అప్పుడు చివరలో మేము అంబులెన్స్ కి కాల్ చేస్తే పది నిమిషాల్లోనే అంబులెన్స్ వారు వచ్చి ఆస్పత్రికి తీసుకెళ్లారు అంతే కానీ మేము ముందే అంబులెన్స్ కి కాల్ చెయ్యలేదు అని స్పష్టంగా వివరణ ఇచ్చారు. ఇట్టి పూర్తి విషయానికి సంబంధించిన వివరాలు ఆధారాలతో సహా మా దగ్గర ఉన్నాయి.ఆపదలో ఆదుకునే అంబులెన్స్ మీద తప్పుడు వార్తను సవరించి ప్రజలు అంబులెన్స్ సర్వీస్ మీద పెట్టుకున్న నమ్మకాన్ని ప్రజల్లో మరింత మెరుగుపర్చేలా మీ పేపర్లో రాయగలరు.

# ఆయిల్ ఫెడ్ భూములను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కుట్రను నిరసిస్తూ నిరసన

తెలంగాణ పత్రిక దమ్మపేట సెప్టెంబర్ 28

దమ్మపేటఆయిల్ ఫెడ్‌కు కేటాయించిన ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, ఆ భూములను వెంటనే ఆయిల్ ఫెడ్‌కే కేటాయించాలని తెలంగాణ రైతుసం ఘం రాష్ట్ర కార్యదర్శి తీగల సాగర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సమీపంలో బస్ భవన్ ఎదుట ఉన్న తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్యా లయం వద్ద అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్యాక్రాంతమైన భూములను ఎమ్మెల్సీ శ్రావణ్




కుమార్, ఆయిల్ ఫెడ్ మాజీ చైర్మన్ కంచెర్ల రామ కృష్ణారెడ్డి, తీగల సాగర్, మహేశ్వరరెడ్డి, కే పుల్లయ్య లు పరిశీలించారు. అనంతరం తీగల సాగర్ మాట్లా డుతూ... పామ్ ఆయిల్ రైతులు, ప్రజలు చేసిన పోరాటాలకు తలొగ్గి భూ కేటాయింపు జీవో ను ప్రభుత్వం తాత్కాలికంగా నిలిపివేసినట్లు ప్రకటించినప్పటికీ, ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న దాదాపు 16 వేల గజాల భూమిని ప్రైవేటీకరించే కుట్రలు ఇంకా సాగుతూనే ఉన్నాయన్నారు. ఆ జీవో ను పూర్తిగా రద్దు చేసి, సదరు భూమిని ఆయిల్ ఫెడ ్కు కేటాయిస్తూ కొత్త జీవో ఇచ్చే వరకు పామ్ ఆయిల్ రైతుల పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో రైతు సంఘం నాయకులు జంగారెడ్డి, శోభన్, చలికాని సూరిబాబు, కారం శ్రీరాములు, దొడ్డ లక్ష్మీ నారాయణ, రాము, మోరంపూడి శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలి

-మరుగుదొడ్లకు మురుగునీటి పైపుల అనుసంధానం చేయాలి

మంగపేట, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

మంగపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన మరుగుదొడ్లకు మురుగునీటి పైపుల అనుసంధానం చేసి విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని గుడివాడ శ్రీహరి డిమాండ్ చేశారు.సోమవారం మంగపేట మండల ప్రజావాణి కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన నూతన మరుగుదొడ్లు సుమారు నాలుగు నెలల



క్రితమే పూర్తయినప్పటికీ, మురుగునీటిని బయటకు తరలించే పైపుల అనుసంధానం ప్రధాన మురుగునీటి కాలువకు చేయకపోవడంతో అవి పూర్తిస్థాయిలో వినియోగంలోకి రావడం లేదని తెలిపారు.పైపుల అనుసంధానంపై కొంతమంది గ్రామస్థులు అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో విద్యార్థులు, ముఖ్యంగా బాలికలు మరుగుదొడ్ల సౌకర్యం లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత, భద్రతను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం, గ్రామస్థులతో సమన్వయం చేసి స్థల పరిశీలన నిర్వహించాలని కోరారు. మురుగునీటి పైపుల అనుసంధానానికి తక్షణ చర్యలు తీసుకుని నూతన మరుగుదొడ్లను విద్యార్థుల వినియోగంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం తగదని, సమస్యను వెంటనే పరిష్కరించి విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలని గుడివాడ శ్రీహరి అధికారులను కోరారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారాలను వేగవంతం చేయాలి

-ప్రజావాణి అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి

-జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) 28 సెప్టెంబర్

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో డి.ఆర్వో అంబ దాస్ రాజేశ్వర్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు తో కలిసి కలెక్టర్ ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, పరిశీలించారు. ఈ సందర్భంగా (91) అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు.





ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారాలను వేగవంతం చేయాలని, పెండింగ్ లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో , వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
మంగళవారం
సెప్టెంబర్ 29 2026
కరీంనగర్



# ఏలినో ప్రభావాన్ని అధిగమించే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలి

-కూరగాయల సాగుతో నిరంతర ఆదాయం
-ఉద్యానవన వ్యవసాయ శాఖ సమన్వయంతో జిల్లాలో కూరగాయల సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహకాలు.
-పాలి హౌస్ ద్వారా కూరగాయలు సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రైతు.
-ఆధునిక సాగు విధానాలను యువ రైతులు ఆదర్శంగా నిలవాలి
-ముత్రాజ్ పల్లి లో ఉద్యాన పంటల క్షేత్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్
-మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్





మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 28

ఏలినో ప్రభావాన్ని అధిగమించే ప్రత్యామ్నాయ పంటలపై రైతులు మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ రైతులకు సూచించారు. సోమవారం కౌడిపల్లి మండలం, ముత్రాజ్ పల్లి గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ వరి సాగును వదిలి పాలీహౌస్ లో 20 గుంటలలో కూరగాయలను సాగు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ముందుగా పాలీహౌస్ లో కీరా దోసకాయ సాగు చేస్తున్నగ్రామానికి చెందిన రైతు కె. రవీందర్ కు చెందిన పాలీహౌస్ ను కలెక్టర్ సందర్శించారు. రైతుతో సాగు ఖర్చు, దిగుబడి, మార్కెటింగ్ మరియు వస్తున్న ఆదాయం గురించి కలెక్టర్ గారు అడిగి తెలుసుకున్నారు. పాలీహౌస్లో కూరగాయల సాగు విధానంపై రైతు రవీందర్ కలెక్టర్ కు వివరిస్తూ రాష్ట్ర పథకం 2018-19 కింద ఏర్పాటు చేసిన ఈ పాలీహౌస్ లో ప్రస్తుతం యూరోపియన్ కీర దోసకాయ సాగు చేస్తున్నానని . 2000 చ.మీ పాలీహౌస్ లో 90 రోజులలో 25 నుండి 30 టన్నుల దిగుబడి వస్తుందని, పంటకు రూ. 7-8 లక్షల వరకు నికర లాభం వస్తుందని రైతు తెలిపారు. రైతును కలెక్టర్ అభినందించి, ఇలాంటి ఆధునిక సాగు విధానాలను యువ రైతులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఆయిల్ పామ్ లో పరాగ పథకం కింద సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలో పరాగ సంపర్క పురుగులను (ఎలిడోబియస్ కామెరూనికస్) స్వయంగా కలెక్టర్ విడుదల చేశారు. ఈ పురుగుల వలన ఆయిల్ పామ్ లో పరాగ సంపర్కం సమర్థవంతంగా జరిగి, గెల బరువు మరియు దిగుబడి పెరుగుతుందని రైతులకు వివరించారు. ఆయిల్ ఫామ్ పంటను పరిశీలించి రైతులందరూ ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గుచూపి అధిక ఆదాయం పొందాలన్నారు. పథకం కింద నిర్మించిన ఫామ్ పాండ్ (వ్యవసాయ కొలను) ను పరిశీలించారు. వేసవిలో ఉద్యాన పంటలకు రక్షక తడులు అందించడానికి ఈ కొలను ఎంతగానో ఉపయోగపడుతుందని అధికారులు కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ప్రతాప్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి, దేవ్ కుమార్ ఉద్యాన విస్తరణ అధికారులు, లివ్ పామ్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# (సర్) కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞనేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలపై జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు వినతి పత్రాలు అందజేత







జగిత్యాల, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల ఏఐసీసీ టీపీసీసీ పిలుపు మేరకు సర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలు ఏకపక్ష విధానాన్ని నిరసిస్తూ జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పాల్గొని పార్టీ నాయకులు కార్యకర్తలకు మద్దతు తెలిపారు. సర్ ప్రక్రియలో చోటు చేసుకున్న నిబంధనలు విరుద్ధంగా ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తున్న అవకతవకలపై నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞనేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ ప్రసాద్ ఆర్డీవో మధుసుధన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ 2002 లో సమగ్ర ఓటర్ నమోదు ప్రక్రియకు అనుగుణంగా అప్పుడు నమోదు చేసుకున్న వారికి ఇప్పుడు సర్ ప్రక్రియలో ధ్రువ పత్రాలు అందజేసిన మళ్లి నోటీసులు రావడం అనేది చాలా విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ తీరుతో బీద మధ్య తరగతి ప్రజలకు చాలా ఇబ్బంది ఉందని ఓట్లు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజా స్వామ్యంలో ఓటు ప్రధాన ఆయుధం అని బీఎల్ఓలకు సరైన పత్రాలు అందజేసిన ఎలక్షన్ కమిషన్ మల్లి నోటీసులు ఇవ్వడం జరిగిందని అన్నారు. దేశంలో ఓట్ల గల్లంతు తొలగింపు వల్ల ఆయా రాష్ట్రాల్లో సీఎంలు కూడ ఓడిపోయిన ఘటనలు జరిగాయని తెలిపారు. అధికారం మారడం 2 శాతంతో మారతాయని 10 శాతం పైగా ఓట్ల తొలగింపుతో అధికార బీజేపీ కేంద్ర ఎన్నికల కమిషన్ కుమ్మక్కు అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన బీద మధ్యతరగతి ప్రజలు ఉంటారని అలాంటి వారి ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి పని దినాలు తగ్గించారని గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. బంగారం వెండి ధరలు గ్యాస్ పెట్రోల్ ధరలు పెంచారని నిత్య అవసరాల ధరలు పెరిగాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరితో సామాన్యుడు సతమతం అవుతున్నాడని కేంద్ర ప్రభుత్వం బంగారం కొనవద్దు ఇంధన పొదుపులో భాగంగా కారులో ప్రయాణం తగ్గించాలని గ్యాస్ వాడకం తగ్గించాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. సర్ ప్రక్రియలో నాకు మాజీ మంత్రి రాజేశం గౌడ్ కు కూడ నోటీసులు వచ్చాయి అంటే సామాన్య ప్రజల పరిస్థితి పట్ల ఆలోచన చేయాలని అన్నారు. అన్ని ధ్రువ పత్రాలు సరిగా ఉండి బీఎల్ఓ లకు పత్రాలు అందజేసినా తమకే నోటీసులు వేస్తే సాధారణ ప్రజల పరిస్థితి అర్థం చేసుకోవాలని అన్నారు. జగిత్యాల జిల్లా ప్రజల పక్షాన కేంద్ర ఎన్నికల కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ చైర్మెన్ దినేష్ మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ టీపీసీసీ నాయకులు కృష్ణ రావు బండ శంకర్ ఆత్మ చైర్మెన్ కాటిపల్లి గంగారెడ్డి మున్సిపల్ చైర్మన్లు మండల పార్టీ అధ్యక్షులు సర్పంచులు కౌన్సిలర్లు మార్కెట్ చైర్మెన్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చెరుకుపల్లిలో ఘనంగా 'పోషణ మాసం' వేడుకలు

-గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవాలి: డిండి సెక్టార్ సూపర్ వైజర్ ఎం. రేణుక రెడ్డి




తెలంగాణ పత్రిక డిండి సెప్టెంబర్ 28:

మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామంలో సోమవారం 'పోషణ మాసం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిండి సెక్టార్ సూపర్‌వైజర్ ఎం. రేణుక మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న 'ఆరోగ్య లక్ష్మి' పథకాన్ని గర్భిణులు, బాలింతలు, మూడేళ్లలోపు చిన్నారులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కేంద్రాల్లో అందించే ఒక్కపూట సంపూర్ణ భోజనాన్ని అందరూ సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. మహిళలు, చిన్నారులలో ఐరన్, క్యాల్షియం లోపాలు రాకుండా ఉండాలంటే నిత్యం రాగిజావ, బెల్లం, పల్లీలు, ఆకుకూరలు, సీజనల్ పండ్లను ఆహారంగా తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి తల్లిదండ్రూ తమ పిల్లల ఆహార అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రైతులు తాము పండించే జొన్నలు, సజ్జలు వంటి తృణధాన్యాలను అమ్మడమే కాకుండా, సొంత వినియోగానికి కూడా వాడుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఐసిడిఎస్ విభాగం నిరంతరం శ్రమిస్తూ, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మీసాల రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి చిరంజీవులు, ఉప సర్పంచ్ బొడ్డు చిట్టెమ్మ, పాండు, అంగన్‌వాడీ టీచర్ పార్వతమ్మ, ఆశా కార్యకర్తలు, వార్డు సభ్యులు, కిశోర బాలికలు, మరియు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అష్టవదాన బంధవు పురస్కార గ్రహీతకు సన్మానం

ముధోల్:28సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

అష్టవదాన బంధవు పురస్కార గ్రహిత ప్రముఖ కవి, సీనియర్ జర్నలిస్ట్ పీసర శ్రీనివాస్ గౌడ్ కు అధికారులు, నాయకులు, మిత్రుల నుండి అభినందనలు తెలుపుతు న్నారు.సోమవారం మండల కేంద్రం లోని పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ సాయిరాం, సీఈఓ భూమ య్యా , సిబ్బంది శాలువాతో సన్మా నించి మిఠాయిలను తినిపించారు. ఇటీవల శ్రీ హంసవాహిని సాహిత్య కళా పీఠం ఆధ్వర్యంలో వాట్సప్ వేదికగా నిర్వహించిన లఘు అష్టవ దాన బంధవు లో పాల్గొని విశిష్ట ప్రతిభకు ఈ పురస్కారం లభించిం దన్నారు. ఈ సందర్భంగా పలువు రు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ సమాజానికి ఉపయో గపడే కవిత్వా లు మరిన్ని రాసి పురస్కారా లు పొందాలని ఆకాంక్షిం చారు.ఈ కా ర్యక్రమంలో పీఏసీఎస్ భూషణ్, రవి తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి




తానూర్:28సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో సోమవారం 'నషా ముక్త్ భారత్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేపట్టారు.కళాశాల ప్రిన్సిపాల్ రవికిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. తానూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్ సి )డాక్టర్ రమ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పారదర్శకత, జవాబుదారీతనంతో సమస్యలను పరిష్కరించాలి

-ఫిర్యాదుల పురోగతిని ఎప్పటికప్పుడు తెలియజేయాలి
-జాప్యం లేకుండా సమస్యలు పరిష్కరించాలి
-మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ ఐపీఎస్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 28

ప్రజావాణిలో అందే ప్రతి ఫిర్యాదుపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకుండా విచారణ పురోగతిని బాధితులకు ఎప్పటికప్పుడు తెలియ జేయాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందిం చడంతో పాటు సమస్యల పరిష్కారంలో పారదర్శకత, జవాబు దారీతనంతో వ్యవహరించాలని సూచించారు.

# బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28 తెలంగాణ పత్రిక

ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు తెలంగాణ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బాకీ కార్డుల ప్రోగ్రాం బాగా చేశారని నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కార్యకర్తలకు అండగా ఉండాలని అన్నారు వెంకటేష్ ను కేటీఆర్ గారు అభినందించారు

# గిరిజన దర్బార్‌లో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో

-త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28:

ఐటీడీఏ కార్యాలయంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టోప్పో ప్రజల నుంచి దరఖాస్తులను స్వయంగా స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 63 దరఖాస్తులు అందగా, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నిబంధనల మేరకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. శాఖ / అంశం దరఖాస్తుల సంఖ్యడిప్యూటీ డైరెక్టర్15 ఇందిర జల ప్రభ 21 ట్రైబల్ రిలీఫ్ ఫండ్ 1 జీవికిగ్యాస్ కనెక్షన్ 1 జిల్లా మత్స్యశాఖ అధికారి డీఎఫ్వో 1జంగానిగూడెం, ఎర్రకుంటకు నూతన విద్యుత్ లైన్లు నకిలీ సర్టిఫికెట్‌పై చర్యలు రెవెన్యూ శాఖ 1 భవనాలు, కాంట్రాక్ట్ పనులు ములుగు 1 ఇందిరమ్మ ఇళ్లు 2 ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ సూరారం, మహదేవపూర్ మండలం 1 ఐటీడీఏమొత్తం 63 ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత మరియు నిబంధనల మేరకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

# ఆత్మకూర్‌లో 91 కిలోల గంజాయి పట్టివేత

- రూ.45.66 లక్షల విలువైన గంజాయి స్వాధీనం.. ముగ్గురు అరెస్ట్

- సి ఐ బాబులాల్




ఆత్మకూర్: సెప్టెంబర్ 28, (తెలంగాణ పత్రిక):

మండలంలోని గుడెప్పాడ్ క్రాస్‌రోడ్ వద్ద వాహన తనిఖీల్లో 91 కిలోల ఎండు గంజాయిని ఆత్మకూర్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆత్మకూర్ సీఐ బాబులాల్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఎస్ఐ పి.తిరుపతి సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన ముగ్గురిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి పట్టుబడింది. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన వెలుగూరి తాతారావు, చింతూరు మండలం మోతుగూడెంకు చెందిన కిలో గోపాల్‌రావు, కిలో సతీబాబులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి సుమారు రూ.45.66 లక్షల విలువైన 91 కిలోల గంజాయి, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి సోమవారం పరకాల కోర్టులో రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ తిరుపతితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వినికిడి లోపం ఉన్న వ్యక్తుల హక్కుల పరిరక్షణకు సమాజం కృషి చేయాలి

-ప్యానెల్ న్యాయవాది ఆకుల సుష్మ




రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, 28, తెలంగాణ పత్రిక.

వినికిడి లోపం ఉన్న వ్యక్తుల హక్కులు, గౌరవం, సమాన అవకాశాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ప్యానెల్ న్యాయవాది ఆకుల సుష్మ అన్నారు.సోమవారం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ చెవిటివారి దినోత్సవం ఘనంగా నిర్వహించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ ఆదేశాల మేరకు, సీనియర్ సివిల్ జడ్జి/కార్యదర్శి పి.లక్ష్మణాచారి సమన్వయంతో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా సుష్మ మాట్లాడుతూ వినికిడి లోపం అనేది వ్యక్తి సామర్థ్యానికి అడ్డంకి కాదని, సరైన సహకారం, విద్య, సాంకేతిక పరిజ్ఞానం, సమాన అవకాశాలు కల్పిస్తే అన్ని రంగాల్లో రాణించగలరని అన్నారు. చిన్న వయస్సు నుంచే వారికి విద్యా, వైద్య, పునరావాస సేవలు అందించడం ముఖ్యమని పేర్కొన్నారు.అనంతరం భవిత కేంద్రంలోని చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయవాది మనీషా, ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, భవిత కేంద్రం ఇంచార్జి బి.పద్మ, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం జీర్ణోదరణకు శృంగేరి పీఠాధిపతుల అనుమతి

-ఆలయం ప్రారంభోత్సవానికి రావాలని జగద్గురులను ఆహ్వానించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-పుష్కరాల అనంతరం యోగా నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ చేయాలని నిర్ణయం

జగిత్యాల, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలోని శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ జీర్ణోదరణ శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం మార్పులు ఉన్నాయని శృంగేరి పీఠాధిపతి జగద్గురులు అన్నారు. ధర్మపురి శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనుల అనుమతి కొరకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు ఆలయ ఈవో శ్రీనివాస్ తో ధర్మపురి అగ్రహారం పెద్దలు సోమవారం శృంగేరి పీఠాధిపతి జగద్గురు స్వాములను సోమవారం దర్శించుకొని ధర్మపురి ఉగ్ర నరసింహ స్వామి పునరుద్ధరణ కోసం చేపడుతున్న పనులను వివరించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ జీర్ణోదరణకు సంబంధించిన పత్రాలను జగద్గురులకు అందజేశారు. ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం ఉందని



నిర్మాణ పనులు ప్రారంభించాలని జగద్గురు స్వాములవారు అనుమతి ఇచ్చినట్లు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురిలోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణకు ప్రభుత్వం ఇటీవల 10 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా ఇటీవల భూమి పూజ పనులు నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ పనుల అనుమతి కోసం మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో శృంగేరి చేరుకున్న బృందం సభ్యులు ఆలయ విస్తరణకు శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం చేపడుతున్న పనులను జగద్గురువులకు వివరించారు. ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు శాస్త్ర సాంప్రదాయాల ప్రకారం ఉన్నాయని పనులు ప్రారంభించి వచ్చే గోదావరి పుష్కరాలలోపు పూర్తి చేయాలని జగద్గురులు సూచించారు. ధర్మపురిలోని శ్రీ యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాలని జగద్గురులు సూచించగా 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాల అనంతరం యోగా నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు చేపడతామని మంత్రి లక్ష్మణ్ కుమార్ జగద్గురువులకు వివరించారు. శ్రీ ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తి అయిన తర్వాత ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని జగద్గురులను మంత్రి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానించారు. మంత్రి గారి ఆహ్వానం మేరకు ఉగ్ర నరసింహ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తానని జగద్గురులు మాట ఇచ్చారని శ్రీ యోగ నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ పనులను గోదావరి పుష్కరాలు ముగిసిన వెంటనే ప్రారంభించాలని ఈ సందర్భంగా జగద్గురులు మంత్రి లక్ష్మణ్ కుమార్ ను ఆదేశించారు. జగద్గురుల ఆదేశాలతో పుష్కరాల అనంతరం నిధులు మంజూరు చేయించి శ్రీ యోగా నరసింహస్వామి ఆలయ పునరుద్ధరణ పనులు సైతం చేపడతామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి తీర్థ ప్రసాదాలతో పాటు శేష వస్త్రాలను జగద్గురులు అందజేశారు.

# వదంతులను నమ్మవద్దు..విద్యార్థుల్లో ఎలుకలు కరిచిన ఆనవాళ్లు లేవు : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా







-విద్యార్థుల ఆరోగ్యంపై క్షుణ్ణంగా ఆరా తీసిన కలెక్టర్

-పాఠశాలలో పరిశుభ్రత, పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి సారించాలి

-అనుమతి లేకుండా బయటి వ్యక్తులను పాఠశాలలోకి రానివ్వొద్దు

-పాలకుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

పాలకుర్తి, సెప్టెంబర్ 28(తెలంగాణ పత్రిక):

సోమవారం జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కిరణ్ ప్రకాష్ తో కలిసి కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి, ఈ నెల 22న విద్యార్థులను ఎలుకలు కరిచినట్లు వచ్చిన సమాచారంపై పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను ఉద్దేశించి భోజనం ఎలా ఉంది? ఆరోగ్యం ఎలా ఉంది? రాత్రి సమయంలో జ్వరం వస్తుందా? ఎలుకలు కరిచినట్లు మీరు వాటిని చూసారా? మీ పేరు ఏమిటి? మీ అమ్మానాన్న పేర్లు? వారు ఏం చేస్తారు? ఏ ఊరు? టీకాలు తీసుకున్నారా? అని ప్రశ్నించారు. అలాగే విద్యార్థుల కాళ్లు, చేతులను నిశితంగా పరిశీలిస్తూ, ఏ సమయంలో జరిగింది? ఆ సమయంలో రక్తం వచ్చినట్లు అనిపించిందా? నొప్పిగా ఏమైనా ఉందా? అని వివరాలు తెలుసుకున్నారు. దీనిపై స్పందించిన విద్యార్థులు.. తమకు జ్వరం లేదని, రక్తం కూడా రాలేదని, భోజనం మంచిగా ఉందని, ఆరోగ్యం బాగుందని కలెక్టర్ కు వివరించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వదంతులను నమ్మవద్దని పేర్కొన్నారు. విద్యార్థులను పరిశీలించిన అనంతరం ఎలుకలు కరిచిన ఆనవాళ్లు ఏవీ లేవని, వారి చేతులు, కాళ్లపై ఎటువంటి గీతలు కూడా కనిపించలేదని తెలిపారు. అనంతరం పాఠశాలలోని భోజన గది, సరుకుల నిల్వ గది, వంటశాల, మరుగుదొడ్లు, మూత్రశాలలు, తదితర ప్రాంతాలను కలియతిరిగి విస్తృతంగా పరిశీలించారు. విద్యార్థుల మంచాలను కూడా తనిఖీ చేశారు.పాఠశాల పరిసరాలను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత విషయంలో పంచాయతీ కార్యదర్శిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, పనికిరాని వస్తువులను వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డికి ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, శుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని, నిల్వ లేకుండా తాజా కూరగాయలతో ఆహారం అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదే విధంగా అనుమతి లేకుండా బయటి వ్యక్తులను పాఠశాల లోపలికి రానివ్వకూడదని స్పష్టం చేశారు.ఎంపిడిఓ, తహసీల్దార్ లు పాఠశాలలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు సయానుగుణంగా ఆహారం తీసుకోవాలని, బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ప్రోత్సహించారు. ఈ పర్యవేక్షణలో తహసీల్దార్ సరస్వతి, ఎంపీడీఓ వేదవతి, వైస్ ప్రిన్సిపల్ వరలక్ష్మి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# శంకుస్థాపనకే పరిమితమైన ఆర్అండ్‌బీ రోడ్డు

-రూ.1.98 కోట్ల నిధులు మంజూరైనా.. నామమాత్రం పనులు చేసి వదిలేశారు.

-నిధుల కొరతన లేక! కాంట్రాక్ట్ నిర్లక్ష్యమా!

తెలంగాణ పత్రిక ఓదెల సెప్టెంబర్ 28

ఓదెల మండల కేంద్రంలో కొమిర ఓదెల మధ్యలో ఉన్న రైస్ మిల్లు నుండి డి86 కెనాల్ నుండి జీలకుంట భీమరిపల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు భారీ నిధులతో శంకుస్థాపన చేసిన ముందుకు సాగడం లేదు ఎంపీటీసీ ఎన్నికలు అనగానే భారీ యంత్రాలతో కాల్వ వెంట ఉన్న మట్టిని పూర్తిగా తొలగించి బొందల గడ్డగా తయారు చేసిన వైనం మళ్లీ ఇప్పటివరకు దాని పురోగతి కనిపించ కపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి నిధుల కొరతన కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా!

అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి హడావుడి చేయడం తప్ప.. పనులు పూర్తి చేయడంలో అధికారులు, పాలకులు చొరవ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓదెల మండలంలోని



డి-86 ఓదెల రైస్‌మిల్లు నుంచి జీలకుంట మెయిన్ రోడ్డు వరకు ఆర్అండ్‌బీ రోడ్డు నిర్మాణానికి 2025 జనవరిలో సి ఆర్ ఆర్ 2023 24 గ్రాంట్రూ.1.98 కోట్ల నిధులతో శంకుస్థాపన చేసి పనులు చేపట్టాలని నిర్ణయించారు. అయితే ఏడాదిన్నరకు చేరువవుతున్నా రోడ్డు పనుల్లో ఆశించిన పురోగతి కనిపించకపోవడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శంకుస్థాపన సమయంలో త్వరలోనే రోడ్డు నిర్మాణం పూర్తవుతుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలింది. హ్యాపీగా ఉన్న రహదారిని భారీ ప్రక్రియలతో బొందల నయం చేసి ప్రయాణికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు నిధులు మంజూరై, పనులకు శ్రీకారం చుట్టి ఇంతకాలం గడిచినా రోడ్డు నిర్మాణం ఎందుకు ముందుకు సాగడం లేదన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ప్రజలకు ఉపయోగపడాల్సిన కోట్లాది రూపాయల అభివృద్ధి నిధులు కాగితాలకే పరిమితమయ్యాయా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ రహదారి పరిస్థితి కారణంగా నిత్యం ప్రయాణించే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ఎన్నికల సమయంలో హామీలు, శంకుస్థాపనలతో హడావుడి చేసే పాలకులు.. ఆ తర్వాత పనుల పురోగతిని పట్టించుకోవడం లేదని మండిపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే కోట్లాది రూపాయల నిధులు మంజూరైనా తమకు ప్రయోజనం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

# ఆచార్య అక్షరమాల'కు స్వర్ణనంది

తానూర్:28సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని దౌలతాబాద్‌కు గ్రామానికి చెందిన యువకవి, తెలుగు ఉపాధ్యాయుడు పడిగెల దేవిదాస్‌కు స్వర్ణనంది పురస్కారం లభించింది. 'ఆచార్య అక్షరమాల' కవితా సంపుటికి గాను ఆదివారం హైదరాబాద్ పట్టణంలోని బిర్లా సెన్స్ ఆడిటోరియంలో మెగా హెల్పింగ్ ఫౌండేషన్ మరియు మెగాఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ నటుల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. దేవిదాస్‌ను కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, కవులు, మిత్రులు అభినందించారు.



# రద్దు చేసిన హైదరాబాద్ బస్ సర్వీసులను పునరుద్ధరించాలి







-మహిళలకు కేటాయించిన ఉచిత బస్ సర్వీసులను కొనసాగించాలి.
-బస్ స్టాండ్ అభివృద్ధికి ప్రకటించిన నిధుల జాడేది.
-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్.
-బస్ స్టాండ్ ఎదుట సిపిఎం ధర్నా డిపో మేనేజర్ కి వినతి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28

కొత్తగూడెం డిపో నుండి హైదరాబాద్ కు వెళ్లే ఎక్స్ప్రెస్ సూపర్ లగ్జరీ బస్సులను రద్దు చేశారని రద్దు చేసిన బస్సులను పునరుద్ధరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎజె రమేష్ డిమాండ్ చేశారు. రద్దు చేసిన బస్ సర్వీస్ లను పునరుద్ధరించాలని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏజీ రమేష్ మాట్లాడుతూ గత 20 రోజుల నుండి కొత్తగూడెం నుండి హైదరాబాదుకు వెళ్లాల్సిన నాలుగు సూపర్ లగ్జరీ బస్సులు రెండు ఎక్స్ప్రెస్ సర్వీసులను రద్దు చేశారని దీనివలన ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. మణుగూరు భద్రాచలం నుండి వచ్చే బస్సులపై ఆధారపడి హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. లేదంటే ఖమ్మం వెళ్లి ఖమ్మం నుండి హైదరాబాదుకి వెళ్లాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని గొప్పలు చెప్పుకుంటూ అసలు మహిళలు ఎక్కడానికి వీలు లేకుండా ఉచిత బస్ సర్వీస్ లను రద్దు చేసిందని విమర్శించారు. హైదరాబాద్ కి అవసరాల రీత్యా వెళ్లాలనుకునే పేద మధ్యతరగతి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం చాలా ఉపయోగకరంగా ఉంటుందని ప్రభుత్వం మూన్నాళ్ల ముచ్చటగానే ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని చేసిందని ఆరోపించారు. ఎప్పుడో పురాతన కాలంలో నిర్మించిన బస్టాండ్ శిథిలావస్థకు చేరి పై పెచ్చులు ఊడి పడుతున్నాయని వర్షాకాలం వస్తే బస్టాండ్ ఆవరణమంతా చిత్తడి చిత్తడి అవుతుందని ఇదే విషయమై పలుమార్లు అధికారులను కలిసిన పైపై మరమ్మతులు చేసి వదిలేసారే తప్ప నూతన భవన నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. బస్టాండ్ లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం అయిన తర్వాత ప్రయాణికుల రద్దీ పెరిగిందని ప్రయాణికుల సంఖ్య కనుగొనంగా బస్సు సర్వీసులను పెంచాల్సిన ఆర్టీసీ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగూడెం నుండి వారికి ఆదాయం రావట్లేదని అందుకే బస్సు సర్వీసులు రద్దు చేశామని చెప్పడం ప్రజల సౌకర్యాన్ని సంక్షేమాన్ని గాలికి వదిలేయడమేనని విమర్శించారు. ఆదాయంతో నిమిత్తం లేకుండా కొత్తగూడెం నుండి హైదరాబాద్ బస్సు సర్వీస్ లను పునరుద్ధరించాలని మహిళలకు కేటాయించిన ఉచిత బస్ సర్వీస్ లను కొనసాగించాలని డిమాండ్ చేశారు. బస్టాండ్ అభివృద్ధికి పద్నాలుగు కోట్లు కేటాయించామని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించారని ప్రకటించిన నిధులు ఎక్కడ ఖర్చు పెట్టారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నూతన బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన నిధులు కాగితాల మీద కనబడుతున్నాయి తప్ప ఆచరణకు నోచుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే బాధ్యత తీసుకొని నూతన బస్టాండ్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

**డిపో మేనేజర్ కి వినతి.**

అనంతరం డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిఎం మాట్లాడుతూ ఆదాయం లేక సర్వీసులు తీసేసామని చెప్పగా ప్రజల సౌకర్యం కంటే ఆదాయమే ముఖ్యమా అని సిపిఎం నాయకత్వం ప్రశ్నించింది. పై అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నూతన బస్ స్టాండ్ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ లక్ష్మి నాయకులు కాఠంగి హరికృష్ణ, లింగయ్య, జలాల్,బాలకృష్ణ, రాములు,రఘు, నసూర్, శారద తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప అభియాన్ లో భాగంగా అంగన్ మిలాన్

-పట్లోళ్ళ మల్లిక అశోక్

మెదక్ జిల్లాప్రతినిధి (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 28



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా ఈరోజు అంగన్ మిలాన్ కార్యక్రమం పట్లోళ్ళ మల్లిక అశోక్ అధ్యక్షతన నిర్వహించిన అంగన్ మిలాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భరత్ ఆధ్వర్యంలో ఈరోజు అంగన్వాడి టీచర్ ఆయమ్మ మరియు ఆశా కార్యకర్తకు ఆర్ పి కి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పేద మధ్యతరగతి కుటుంబాలకు వారి పిల్లలకు విద్య ఆటపాటలు నేర్పుతూ వారికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన పాలు గుడ్లు, పౌష్టిక ఆహారము అందించ టంతో పాటు వారి యొక్క ఎదుగుదలను వార వారము గుర్తించడము గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వారు ఆహారము పాలు గుడ్లు అందించి వారికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉన్న వాటిని గమనించి అంగన్వాడి టీచర్ వారి ఆలనా పాలన చూస్తారని.ఆశా కార్యకర్తలు పిల్లల ఆరోగ్య పరిస్థితిని,గర్భిణీల పర్యవేక్షణలో ప్రసూతి కి సంబంధించిన వాటి ని చూసుకుంటారని కేంద్ర ప్రభుత్వం గుర్తించి వారికి ఘనంగ సత్కరించడం జరిగింది . ఇట్టి కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మల్లికా సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి , సేవా సంకల్ప అభియాన్ జిల్లా కన్వీనర్ ఈర్ల రంజిత్ రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షులు నాయిని ప్రసాద్, 21 వార్డ్ కౌన్సిలర్ పబ్బ రాజమణి లక్ష్మణ్, బాలానగర్ సర్పంచ్ మెదక్ రూరల్ మండలాధ్యక్షులు బెండవీన, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా కన్వీనర్ సౌజన్య, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎల్ ఎన్ రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సన్నీ,చైతన్య,జిల్లా వ్యాపార వాణిజ్య సెల్ అధ్యక్షుడు బజ్జూరి భిక్షపతి కిషన్ మోర్చ నాయకులు శేఖర్, తదితర బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హృదయ ఆరోగ్యంపై అవగాహన పెరిగిపోతున్న గుండె సంబంధిత కేసులు యువతలోనే అధికం

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక)



ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ సమాఖ్య (డబ్ల్యూహెచ్ఎఫ్) మరియు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ) సహకారంతో ప్రపంచ హృదయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. గుండెపోటు తో సహా గుండె సంబంధిత వ్యాధుల (సివిడి) పై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడమే ఈ రోజు ముఖ్య ఉద్దేశం. 2026 సంవత్సరానికి గాను, ఈ ప్రచారం 'డోంట్ మిస్ ఏ బీట్' అనే ప్రధాన ఇతివృత్తంతో కొనసాగుతోంది.

**గోల్డెన్ అవర్‌లో ప్రాణదాతగా ఎమర్జెన్సీ జి హెచ్ ఎస్ సేవలు:**

తెలంగాణలోని ఎమర్జెన్సీ జి హెచ్ ఎస్ 108 అత్యవసర సేవలు గుండె సంబంధిత రోగుల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నా యి. అత్యంత కీలకమైన గోల్డెన్ అవర్‌లో 24x7 ఉచిత అత్యవసర సేవలను అందిస్తూ, రోగులకు తక్షణ ప్రీ-హాస్పిటల్ సంరక్షణను అందించి, వీలైనంత త్వరగా ఆసుపత్రులకు తరలిస్తున్నారు.

**నమోదవుతున్న కేసులు గణాంకాలు**

మొత్తం స్పందించిన 8,08,755 కేసులలో 3% (22,699) కేసులు కేవలం గుండె సంబంధిత సమస్యల వల్లనే నమోదయ్యాయి.ఛాతీ నొప్పికి సంబంధించిన కేసులు నెలకు సగటున 1,892 చొప్పున నమోదు కాగా, అంటే రోజుకు సగటున 62 కేసులు నమోదవుతున్నాయి.

**యువతలోనే ఎక్కువ ప్రభావం:**

ఒకప్పుడు గుండె సంబంధిత సమస్యలు కేవలం 60 ఏళ్లు పైబడిన వృద్ధులకు మాత్రమే పరిమితమని భావించేవారు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వయసుతో సంబంధం లేకుండా అన్ని వయసుల వారు గుండె జబ్బుల బారిన పడుతుండటం గమనార్హం. నమోదైన కేసులలో దాదాపు 60 శాతం (13,508) కేసులు 31 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారిలోనే కనిపించడం ఆందోళన కలిగిస్తోంది.

గమనిక: అత్యవసర పరిస్థితిలో 108కి కాల్ చేయడం మర్చిపోవద్దు.

# సీఎం పర్యటనకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-ఎస్పీ మహేష్ బి గితే, వివిధ శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ ,28, తెలంగాణ పత్రిక:



ఈ నెల 30వ తేదీన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి రానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్... ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో సోమవారం ఉదయం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, అలాగే సిరిసిల్ల గరుడ బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించనున్నారని తెలిపారు. పోలీస్ అధికారులు హెలిప్యాడ్, పబ్లిక్ మీటింగ్ స్థలంలో బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు పకడ్బందీగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఈఈ ఆర్ అండ్ బీ హెలిప్యాడ్, సభ స్థలం వద్ద స్టేజ్, పార్కింగ్ ఏర్పాట్లు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి పారిశుధ్య పనులు, తాగు నీటి సరఫరా కోసం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్ పీ డీ సీ ఎల్ అధికారులు విద్యుత్ సరఫరా ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని పనులు గడువులోగా ఆయా శాఖల అధికారులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ కాంగ్రెస్ మైనార్టీ పట్టణ అధ్యక్షుడిగా అబ్దుల్ రజాక్ నియామకం

వేములవాడ, సెప్టెంబర్, 28, తెలంగాణ పత్రిక:




వేములవాడ పట్టణ కాంగ్రెస్ మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు మహమ్మద్ అబ్దుల్ రజాక్ నియమితులయ్యారు.సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర బీసీ సలహాదారు, మాజీ రాజ్యసభ సభ్యులు వి.హనుమంతరావు, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు రియాజ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్లు పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ.తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు రియాజ్, పట్టణ అధ్యక్షుడు మధు, మాజీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మహమ్మద్ షాహిద్ పాషా, మొహమ్మద్ సోహెల్ ఖాన్, ఫసి ఉద్దీన్, సయ్యద్ షబ్బీర్, ఎదురుగట్ల రాము తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ,ఆరోగ్య శాఖలో పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

-జాతీయ ఆరోగ్య మిషన్ కింద వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం
-జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి వై. పవిత్ర

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్–28 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కార్యక్రమం కింద వైద్య ఆరోగ్య శాఖలో వివిధ ఖాళీల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి వై. పవిత్ర సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టుల వివరాలు ల్యాబ్ టెక్నీషియన్ 08, స్టాఫ్ నర్స్ – 15, ఎంఎల్‌హెచ్‌పి – 08, ఎస్టీఎల్ఎస్– 02, ఏఎన్ఎం – 03, ఫార్మసిస్ట్ – 01, పాథాలజిస్ట్ – 01, ఓబిజి స్పెషలిస్ట్ – 02 చొప్పున మొత్తం పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు పూర్తి వివరాలు, అప్లికేషన్ కొరకు జిల్లా అధికారిక వెబ్‌సైట్ www.peddapalli.telangana.gov.in లో చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కోటగిరిలో సిసి రోడ్లు ప్రారంభం.



కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28:

కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సీ సబ్ ప్లాన్ కింద 70 లక్షల నిధులు మంజూరు కావడంతోఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ పనులు స్థానిక తహసిల్దార్ గంగాధర్ ఎంపీడీవో విష్ణు స్థానిక ప్రజా ప్రతినిధులు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షాహిద్ హుస్సేన్ మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్ ఎంపిని వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి పి.ఐ.సి. అధ్యక్షులు కూచి సిద్ధు పంది ముక్కుల సాయిలు అధికారులు పంచాయతీరాజ్ నవదీప్ గౌడ్ గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## గవర్నర్ ని కలిసిన లక్ష్మీ నివాస్



కల్వకుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 28( తెలంగాణ పత్రిక)

తెలంగాణ టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాసూరజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

## కాలుతున్న మోటార్లు ఎండుతున్న పంటలులో వోల్టేజ్ తో అన్నదాతల అవస్థలు

-ఏడాదిగా ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్ కోసం ఎదురుచూపులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కుర్దులింగంపల్లి గ్రామ ప్రాంత రైతులు లో వోల్టేజీ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్కువ విద్యుత్ సరఫరాతో మోటార్లు కాలిపోతుండగా, సాగునీరు అందక పంటలు ఎండిపోతున్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్‌పై 30కి పైగా మోటార్లు ఉండటంతో విద్యుత్ సరఫరా సరిగా అందడం లేదని తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజ్ వైర్లు తరచూ కాలిపోతూ పది నిమిషాలకోసారి సమస్య తలెత్తుతోందని వాపోయారు. ఇనుప ట్రాన్స్‌ఫార్మర్ కావడంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని రైతులే స్వయంగా ఫ్యూజ్ వైర్లు వేసుకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంప్రూవ్‌మెంట్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఏడాది కాలంగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కాలేదన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపిన రైతులు, ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి లో వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి, అదనపు సామర్థ్యం కలిగిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేవూరి మహేష్‌రెడ్డి, బోయనగారి రాజు, రమేష్‌రెడ్డి, శ్రావణి, సంజీవరెడ్డి, సత్యంరెడ్డి, పిన్నింటి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంగునూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో లో వోల్టేజ్ సమస్య

-విద్యుత్ ఉపకరణాలు దెబ్బతింటున్నాయని కాలనీవాసుల ఫిర్యాదు




నంగునూరు, సెప్టెంబర్ 28(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కొంతకాలంగా నెలకొన్న లో వోల్టేజ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. కాలనీలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ఇళ్లలోని విద్యుత్ ఉపకరణాలు సరిగా పనిచేయడం లేదని తెలిపారు. లో వోల్టేజ్ కారణంగా ఫ్యాన్లు, టీవీలు, ఫ్రిజ్‌లు, మిక్సీలు, ఇతర విద్యుత్ పరికరాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా తక్కువ వోల్టేజీతో ఉండటంతో రోజువారీ అవసరాలకు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో విద్యుత్ సమస్యతో కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు పలుమార్లు తెలియజేసినా సమస్య పూర్తిస్థాయిలో పరిష్కారం కాలేదని కాలనీవాసులు పేర్కొన్నారు. అధికారులు వెంటనే కాలనీలో విద్యుత్ సరఫరాను పరిశీలించి, లో వోల్టేజ్‌కు గల కారణాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, లైన్లు తదితరాలను పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజావాణిలో అధికారులను విజ్ఞప్తి చేశారు.

## మొగిలిపాకలో ఘనంగా గణేష్ శోభాయాత్ర



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 28.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మొగిలిపాక గ్రామంలో స్నేహ యూత్ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ మహారాజ్ శోభాయాత్రను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కాంగ్రెస్ నాయకులు మామిడి సత్తిరెడ్డి కుటుంబ సభ్యులు గణేష్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ గణేష్ మహారాజ్ ఆశీస్సులు గ్రామ, మండల ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో బత్తిని సహదేవ్ గౌడ్, పాశం సత్తిరెడ్డి, చెరుకు శివయ్య, కొండూరు బాలరాజు, సతీష్, పబ్బు ఎల్లయ్య, పులిపలుపుల రాములు, మర్ల మల్లేశం తదితరులు పాల్గొన్నారు. మహిళా కోలాట బృందాలు ఆటపాటలు, నృత్యాలతో సందడి చేయగా, గ్రామ ప్రజలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి





-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

-ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, బల్మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -28, తెలంగాణ పత్రిక:

ఈ నెల 30వ తేదీన బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో రగుడు బై పాస్ రోడ్ వద్ద పబ్లిక్ మీటింగ్ స్థలాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, ఐఎస్ డబ్ల్యూ ఎన్ సీ ఎస్పీ మాధవ రావుతో కలిసి పరిశీలించారు. అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్ లో హెలిప్యాడ్ నిర్మాణ పనులు కొనసాగుతుండగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్... ఎస్పీ మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, ఐఎస్ డబ్ల్యూ ఎన్ సీ ఎస్పీ మాధవ రావు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని, అలాగే సిరిసిల్ల రగుడు బై పాస్ రోడ్ వద్ద ఉన్న మైదానంలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించ నున్నారని తెలిపారు. పోలీస్ అధికారులు హెలిప్యాడ్ నుంచి పబ్లిక్ మీటింగ్ స్థలం వరకు బందోబస్త్, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అధికారులతో సమీక్ష.ఈ నెల 30వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి రాక నేపథ్యంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, ఐఎస్ డబ్ల్యూ ఎన్ సీ ఎస్పీ మాధవ రావు, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈఈ ఆర్ అండ్ బీ హెలిప్యాడ్, స్థభ స్థలం వద్ద స్టేజ్, పార్కింగ్ ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి పారిశుధ్య పనులు, తాగు నీటి సరఫరా కోసం ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఎన్ పీడీసీఎల్ అధికారులు విద్యుత్ సరఫరా ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారి హిమశ్రీ, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, డీఎస్పీలు నాగేంద్రాచారి, నర్సిరెడ్డి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలి

-బీజేపీ చేతిలో కీలుబొమ్మలా మారిన చీఫ్ ఎలక్షన్ కమిషనర్

-'ఓటు చోరీ' ఆరోపణలపై నల్లగొండ కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ధర్నా

-సీఈసీ దిష్టిబొమ్మ దహనం.

-ఓటర్ల జాబితాపై వచ్చిన అభ్యంతరాలకు ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలి

-పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్

నల్లగొండ, సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ఓటర్ల పేర్ల తొలగింపు, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న అభ్యంతరాల నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్‌కుమార్ గౌడ్ సూచన మేరకు, నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి ఓటు సురక్షితంగా ఉండేలా ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా సాగాలని. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ లేవనెత్తుతున్న ప్రశ్నలకు ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలన్నారు ఓటర్ల జాబితా, సర్ ప్రక్రియకు సంబంధించి అనేక అంశాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సంఘంలోని ఇద్దరు కమిషనర్లు కూడా కొన్ని అంశాలపై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు పూర్తి వివరాలు వెల్లడించి, ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని బాలు నాయక్ అన్నారు. ఈ అంశాలపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఓటర్ల జాబితాలో ఎవరి పేర్లు తొలగించబడ్డాయి, ఎందుకు తొలగించబడ్డాయి, ఏ విధానాన్ని అనుసరించారు అనే విషయాలపై పారదర్శకత అవసరం. అర్హత ఉన్న ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాలి. ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం మరింత బలపడేలా ఎన్నికల సంఘం వ్యవహరించాలిఅని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఓటు అనేది ప్రజల ప్రజాస్వామ్య హక్కు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పూర్తి పారదర్శకత ఉండాలి. ఓటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పద్ధతిలో తన నిరసనను తెలియజేస్తోందని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రత ఏర్పాట్లు:జిల్లా ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, 28, తెలంగాణ పత్రిక.





జిల్లాలో ఈ నెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా వీవీఐపీ భద్రత, బందోబస్తు విధులు, సభా ప్రాంగణం భద్రత, హెలిప్యాడ్ భద్రత, ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్ బందోబస్తు , వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ క్లియరెన్స్, ప్రజల రాకపోకల నియంత్రణ,అత్యవసర పరిస్థితుల నిర్వహణ, పోలీస్ సిబ్బంది విధుల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ప్రతి ప్రాంతంలో భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశించారు.వివిధ జిల్లాల నుండి బందోబస్తుకి వచ్చే అధికారులు,సిబ్బందిని సమన్వయం చేస్తూ విధులు నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రయాణించే రూట్‌లో ముందస్తు తనిఖీలు నిర్వహించి, రూట్ క్లియరెన్స్‌ను పకడ్బందీగా చేపట్టాలని,సభా ప్రాంగణంలో ప్రవేశించే వ్యక్తులు, వాహనాలపై నిఘా ఉంచి,అవసరమైన చోట మెటల్ డిటెక్టర్లు మరియు ఇతర భద్రతా తనిఖీలు నిర్వహించాలన్నారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టడంతో పాటు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలతో పాటు ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా చేపట్టాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సి.ఐ లు, ఆర్.ఐ లు, ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్లా

ఆత్మకూరు: సెప్టెంబర్ 28, (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలం హౌస్‌బుజుర్గ్, కటాక్షపూర్ గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బుర్ర రాజు, వల్లేపు కోమల కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని చల్లా ధర్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతుల సంక్షేమమే సహకార సంఘాల ప్రధాన లక్ష్యం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, సెప్టెంబర్,28, తెలంగాణ పత్రిక.

శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో నూతనంగా ఏర్పడిన పిఎసిఎస్ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై పాలకవర్గ సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన.మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.ఈ సందర్భంగా పుల్కం రాజు మాట్లాడుతూ. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి కోసం దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ రైతులు బాగుంటేనే గ్రామాలు,పట్టణాలు అభివృద్ధి చెందుతాయనే ముఖ్య ఉద్దేశంతో సహకార సంఘాలు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన సమయంలో సహకారం అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఎంతో ముఖ్యమైనవని రైతులకు రుణాలు,ఎరువులు, విత్తనాలు తదితర అవసరాలను సకాలంలో అందిస్తూ వారికి అండగా సహకార సంఘాలు నిలవాలి అని రైతుల కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలు, సహాయ



కార్యక్రమాలు అర్హులైన ప్రతి రైతుకు చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు మన సహకార సంఘం పరిధిలోని 22 గ్రామాల లో ఉన్న రైతులకు ఏ సమస్య వచ్చినా వారి పక్షాన పాలకవర్గ సభ్యుల నిలబడి,సాధ్యమైనంత వరకు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలి అని సహకార సంఘం సభ్యులకు,రైతులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని పుల్కం రాజు అన్నారు,సహకార సంఘం సభ్యులందరూ ఐక్యంగా పనిచేస్తూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని,తద్వారా రైతులకు మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకురావచ్చు అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,ఆత్మ కమిటీ చైర్మన్,మున్ను ముకుందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్,కౌన్సిలర్ కొండ రాజశేఖర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్, పిఎసిఎస్ కార్యదర్శి,అధికారులు,రైతు సంఘాల సభ్యులు,పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 1న పెద్దపల్లిలో భారీ జాబ్ డ్రైవ్

-నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

-జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్ 28 ( తెలంగాణ పత్రిక )

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాల మేరకు జిల్లా ఉపాధి శాఖ, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) రీజినల్ సెంటర్ సహకారంతో అక్టోబర్ 1న గురువారం పెద్దపల్లిలో భారీ జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. రాజశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి బస్ స్టాండ్ సమీపంలోని బస్ డిపో ప్రాంగణంలో ఉన్న టాస్క్ రీజినల్ సెంటర్లో ఈ జాబ్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన యువతీ, యువకులు ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 2:00 గంటల వరకు హాజరుకావాలని సూచించారు.ఈ జాబ్ డ్రైవ్లో పలు ప్రముఖ కంపెనీల్లో వివిధ ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎల్.ఎన్. గ్రూప్లో అసెంబ్లీ ఆపరేటర్ పోస్టులకు నెలకు రూ.18,000 నుంచి రూ.21,000 వరకు, రేడియంట్ సంస్థలో ఇంటర్న్షిప్ ప్లేస్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా రూ.13,000 నుంచి రూ.15,000 వరకు స్టైపెండ్, ఉద్యోగాలకు రూ.13,000 నుంచి రూ.20,000 వరకు వేతనం లభించనున్నట్లు తెలిపారు. ఐసీఐసీఐ బ్యాంక్లో రిలేషన్షిప్ మేనేజర్ పోస్టులకు సంవత్సరానికి రూ.3.1 లక్షల నుంచి రూ.3.5 లక్షల వరకు, ఐడీఎఫ్సీ ఫస్ట్ బ్యాంక్లో బ్యాంకింగ్ అసోసియేట్ పోస్టులకు రూ.25,000 నుంచి రూ.45,000 వరకు వేతనం ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా డి-మార్ట్లో క్యాషియర్, ప్రమోటర్స్ పోస్టులకు నెలకు రూ.18,000, నీమ్యాన్స్లో సేల్స్ ప్రమోటర్ పోస్టులకు నెలకు రూ.15,000 నుంచి రూ.25,000 వరకు, టెక్ మహీంద్రాలో డేటా అనలిస్ట్ పోస్టులకు సంవత్సరానికి రూ.3.8 లక్షల నుంచి రూ.4.1 లక్షల వరకు వేతనం లభించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగ అవకాశాలకు సంస్థలను బట్టి 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఐటీఐ, పీజీ తదితర విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు అర్హులని తెలిపారు. కొన్ని పోస్టులకు వయస్సు, విద్యా విరామం తదితర ప్రత్యేక అర్హతలు వర్తిస్తాయని పేర్కొన్నారు. అర్హత కలిగిన పురుషులు, మహిళలు ఈ జాబ్ డ్రైవ్లో పాల్గొనవచ్చని, నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## తహసిల్ కార్యాలయం వద్ద పెట్రోల్ డీజిల్ ఔట్లెట్ ఏర్పాటు చేస్తే రద్దీ పెరుగుతుంది

-బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి ఆవేదన

జగిత్యాల సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో మూడు సంవత్సరాల క్రితం ఓల్డ్ బస్టాండ్ వద్ద గల పోలీస్ క్వార్టర్స్ యందు పెట్రోల్ డీజిల్ ఔట్లెట్ ఏర్పాటు చేస్తామని తలపెట్టి టెండర్ కూడా పిలిచి మధ్యలోనే అవివేసినారని కానీ ఎటువంటి అనుమతులు లేకుండ చారిత్రక తహశీల్దార్ కార్యాలయం కూల్చివేసి అట్టి ప్రదేశంలో పెట్రోల్ డీజిల్ ఔట్లెట్ ఏర్పాటు చేస్తుండటం ఆశ్చర్యకరంగా ఉందని జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తహసిల్



కార్యాలయం వద్ద పెట్రోల్ డీజిల్ ఔట్లెట్ ఏర్పాటు చేయడం వలన అక్కడ రద్దీ పెరుగుతుందని ఇప్పటికైనా కలెక్టర్ భేషజాలకు పోకుండా ఎస్పీతో సమన్వయం చేసుకొని పెట్రోల్ డీజిల్ ఔట్లెట్ ఏర్పాటు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. గత కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిజిపి ఐజి కి పోలీస్ క్వార్టర్స్ యందు పెట్రోల్ డీజిల్ అవుట్లెట్ ఏర్పాటు చేయాలని లేఖ రాయడం కూడ జరిగిందని గుర్తు చేశారు. 100 ఏండ్ల కింద నిర్మాణం కాబడిన తహసీల్దార్ ఆఫీస్ మారమ్మత్తు చేయడం కనీస బాధ్యతని పోలీస్ క్వార్టర్ లో పెట్రోల్ పంప్ ఏర్పాటు ద్వారా పోలీస్ వెల్ఫేర్ ఫండ్ 621 స్క్వేర్ యార్డ్స్ జిఓ ఎంఎస్ నెంబర్ 575 ద్వారా పెట్రోల్ బంక్ లీజ్ అగ్రిమెంట్ ఏకపక్షంగా ఎలాంటి టెండర్ నిబంధనలు పాటించలేదని తెలిపారు. లీజ్ అగ్రిమెంట్ కేవలం 8,45,000 మాత్రమే ఏకపక్షంగా ఎలాంటి లేని అధికారం కల్పించుకొని తీసుకున్న నిర్ణయమని కలెక్టర్ కూడా చట్టానికి అతీతుడు కాదని అన్నారు. 138 సర్వే నంబర్ లో గల ల్యాండ్ లో కేవలం 4 గుంటలు మాత్రమే పెట్రోల్ బంక్ కోసం ఉపయోగించాలని తెలిపారు. సిరిసిల్లలో ముఖ్యమంత్రి పర్యటన అంశంపై స్పందిస్తూ కేటీఆర్పై ఎలాంటి ప్రభావం చూపదని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

# సమిష్టి సహకారంతో సంఘం అభివృద్ధి

గంభీర్రావుపేట సింగిల్ విండో చైర్మన్ వేషాల వెంకటి

గంభీర్రావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28

రైతులు, సభ్యుల సమిష్టి సహకారంతోనే సంఘం అభివృద్ధి సాధ్యమవుతుందని గంభీర్రావుపేట సింగిల్ విండో చైర్మన్ వేషాల వెంకటి అన్నారు. సోమవారం ఆయన అధ్యక్షతన సింగిల్ విండో మహాజన సభ నిర్వహించారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పెద్దలు మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం జిల్లా నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డితో పాటు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు చైర్మన్ వెంకటి మాట్లాడుతూ రైతులు ఆయిల్పామ్ సాగు వైపు ముందుకు రావాలని, సంఘం తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఫార్మర్







ప్రొడ్యూస్ ఆర్గనైజేషన్ కోసం సంఘ పరిధిలోని 750 మంది సభ్యులు రూ.2 వేల చొప్పున చెల్లించాల్సి ఉండగా, ఇప్పటివరకు 450 మంది చెల్లించారని తెలిపారు. గతంలో మాదిరిగానే రైతులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే ఆరబెట్టుకో వాలని, జియో ట్యాగింగ్ అందుబాటులోకి వస్తున్నందున కేంద్రాల్లోనే తూకాలు నిర్వహిస్తామని వివరించారు అనంతరం నూతనంగా నియామక మైన సింగల్ విండో చైర్మన్ వేషాల వెంకటితో పాటు డైరెక్టర్ లను మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు శాలువాతో సన్మానించారు కార్యక్రమ ంలో కార్యదర్శి రాజిరెడ్డి, వైస్ చైర్మన్ బలరాం రెడ్డి, ప్రత్యేక అధికారి రాములు నాయక్ డైరెక్టర్లు, వ్యవసాయ సహకార సంఘ బృందం, అక్కు పెల్లి నాగరాజు, దేవేందర్, నరేందర్ నవీన్ పాల్గొన్నారు.

## ప్రజావాణికి 10 ఫిర్యాదులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం అధికారులు

నంగునూరు, సెప్టెంబర్ 28(తెలంగాణ పత్రిక) :

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్, తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వ్యక్తిగత, గ్రామీణ, రెవెన్యూ, విద్యుత్ తదితర సమస్యలపై వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా మొత్తం 10 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఎంపీడీవో కార్యాలయానికి సంబంధించి 2 ఫిర్యాదులు, విద్యుత్




శాఖకు 2, రెవెన్యూ శాఖకు 4, వ్యవసాయ మార్కెటింగ్ శాఖకు 1, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 1 ఫిర్యాదు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను అధికారులు స్వీకరించి, సమస్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొన్ని సమస్యలు సంబంధిత శాఖల పరిధిలో ఉండటంతో ఆయా శాఖల అధికారులకు ఫిర్యాదులను పంపించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస్, తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగం ఆశ చూపి 50 వేలు స్వాహా - ఎస్పీని ఆశ్రయించిన మహిళ

జగిత్యాల, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):



మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.50 వేలు తీసుకుని నాలుగేళ్లుగా కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తూ ఓ మహిళ జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కు సోమవారం గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు చేసింది. గొల్లపెల్లి మండలం చిల్వాకోడూర్ గ్రామానికి చెందిన ఆలియా ఫాతిమా అనే మహిళ మాట్లాడుతూ తనకు ఉర్దూ మీడియంలో పీజీ బీఈడీ విద్యార్హతలు ఉన్నాయని ఉద్యోగ నియామకాలు లేక చాలా కాలంగా ఉపాధి లేకుండ ఉన్నానని అన్నది. ఈ క్రమంలో తన భర్త స్నేహితుడి ద్వారా జగిత్యాల జిల్లా మైనారిటీ వెల్ఫేర్ కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో సూపరింటెండెంట్గా పనిచేస్తున్న మహమూద్ అలీ తండ్రి జాఫర్ అనే వ్యక్తి పరిచయమయ్యాడని. తన విద్యార్హతలను పరిశీలించిన అనంతరం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో టీచర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పాడని పేర్కొంది. ఉద్యోగం కోసం మొత్తం రూ లక్ష ఖర్చవుతుందని, ముందుగా రూ.50 వేలు చెల్లించాలని ఉద్యోగం వచ్చిన తర్వాత మిగిలిన 50 వేలు ఇవ్వాలని చెప్పడంతో అతడిని నమ్మి తాను తన భర్త కలిసి 50 వేలు చెల్లించినట్లు పేర్కొంది. అయితే డబ్బులు తీసుకున్నప్పటికీ నాలుగేళ్లు గడిచినా ఉద్యోగం ఇప్పించలేదని ప్రతిసారీ ఏవేవో కారణాలు చెబుతూ కాలయాపన చేస్తున్నాడని ఆరోపించింది. ప్రస్తుతం తమకు డబ్బులు అవసరమై నగదు తిరిగి ఇవ్వాలని కోరుతున్నా ఇవ్వడం లేదని పేర్కొంది. తనపై ఎవరికైనా ఫిర్యాదు చేసినా ఈ విషయం ఎక్కడైనా చెప్పినా డబ్బులు తిరిగి ఇవ్వనంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఫిర్యాదులో ఆరోపించింది. ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి డబ్బులు తీసుకుని నాలుగేళ్లుగా మోసం చేస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తనకు రావాల్సిన 50 వేలు తిరిగి ఇప్పించి న్యాయం చేయాలని ఎస్పీకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపింది.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

-రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జీ.



తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28:

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిస్తూ, సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 24 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 15, ఇందిరమ్మ ఇండ్లకు 3, ఉద్యోగాలకు సంబంధించినవి 4, ఇతర సమస్యలకు సంబంధించినవి 2 ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి అర్హత ఆధారంగా సమస్యలను పరిష్కరించాలని, దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్యార్థిని సన్మానించిన: డాక్టర్ జె.చంద్రకాంత్



తానూర్:28సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని కోలూర్ గ్రామానికి చెందిన పంకజ్ బాగాడే ఎంబీబీఎస్ సీటు సాధించి సత్తా చాటారు. రైతు కుటుంబానికి చెందిన పంకజ్ బాగాడే నీట్లో 464 మార్కులు సాధించి వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబీబీఎస్లో సీటు సాధించిన సందర్భంగా పంకజ్ ను సోమవారం (ఓంకార్ హాస్పిటల్) డాక్టర్ చంద్రకాంత్ సన్మానించి అభినందించారు. వైద్య విద్య ను దిగ్గజయంగా పూర్తిచేసి పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని విద్యార్థికి సూచించారు. విద్యార్థి తండ్రి భీం రావ్ ను సన్మాని ంచారు కార్యక్రమంలో పంకజ్ సమీప బంధువులు, ఆస్పత్రి సిబ్బంది, మెడికల్ సిబ్బంది, పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## సర్వసాధారణంగా సర్వసభ్య సమావేశం

**-హాజరైన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్**



**ముధోల్:28సెప్టెంబర్(తెలంగాణ పత్రిక):**
ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ అధ్యక్షతన సోమవారం ముధోల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం జరిగింది.ఇట్టి సమావేశానికి ఆయా శాఖల అధికారులు, గ్రామాల సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ముందుగా కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. సభలో భాగంగా ఒక్కొక్క శాఖ అధికారులు వారు గతంలో చేపట్టిన పనులు,రాబోయే కాలంలో చేపట్టబోయే పనులను గూర్చి వివరించారు.సమస్యలున్న ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.ప్రజాప్రతినిధులు చరవాణి ద్వారా సంప్రదిస్తే గౌరవపూర్వకంగా మాట్లాడాలని ఎడ్ బిడ్ గ్రామ సర్పంచ్ సూచించారు.వ్యవసాయ శాఖ ఏవో రచన ను రైతు భీమాలు ఎన్ని అందాయి ఇంకా ఎన్ని పెండింగ్ లో ఉన్నాయని అడిగారు.స్పష్టమైన సమాచారం తో సమావేశానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లక్ష్మణ్,ఎంపిడిఓ లవకుమార్, ఎంపీఓ శివకుమార్,ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన పరిసరాలతోనే సీజనల్ వ్యాధుల నియంత్రణ.

**-జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు.**



**తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 28:**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టవచ్చని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు తెలిపారు. సోమవారం రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మదనపల్లి గ్రామంలో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వచ్ఛతా హి సేవ--2026' కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల్లో చెత్తాచెదారం పేరుకుపోవడం, మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు నిర్వహించి బాధితులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో ఇంటింటి ఆరోగ్య సర్వేను పకడ్బందీగా చేపట్టి వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మలేరియా, డెంగ్యూ కేసులు నిర్ధారణైన ప్రాంతాల్లో తక్షణమే ఇంటింటి సర్వే నిర్వహిస్తూ, దోమల నివారణ మందులను పిచికారీ చేస్తున్నట్లు చెప్పారు. వ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగ అనీష్, మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ డాక్టర్ దీప్తి, డాక్టర్ తరుణ్, సూపర్‌వైజర్ దేవమ్మ, ఆరోగ్య కార్యకర్తలు రవి, రాజయ్య, కల్పన, దేవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

**-ప్రతి దరఖాస్తును నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి.**
**-జిల్లా కలెక్టర్ అంకిత్.**





**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28**
ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్‌తో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, ఉపాధి, పింఛన్లు, గృహాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలపై ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి పరిష్కారం చూపేందుకు ప్రజావాణి కార్యక్రమం కీలక వేదికగా పనిచేస్తుందన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీఓ కార్యాలయాల్లోనే వినతులు సమర్పించి, స్థానిక స్థాయిలో సమస్యల పరిష్కారం పొందవచ్చన్నారు. వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పించడం ద్వారా సమస్యల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేయవచ్చని తెలిపారు.

**ప్రజావాణిలో స్వీకరించిన కొన్ని వినతులు:**
పాల్వంచ మండలం బసవతారక కాలనీకి చెందిన బానోతు వీరు నాయక్, సోములగూడెం రెవెన్యూ గ్రామంలోని సర్వే నంబర్ 62/85లోని 5.31 కుంటల వ్యవసాయ భూమికి విద్యుత్ సదుపాయం కల్పించేందుకు ఎన్‌ఓసీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ వినతి సమర్పించారు. పట్టా లేని కారణంగా ఎన్‌ఓసీ జారీ చేయడం లేదని, తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసినప్పటికీ జాప్యం జరుగుతోందని వివరించారు. ఈ వినతిని పరిశీలించిన కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో, విద్యుత్ శాఖ అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు. అశ్వారావుపేట మండలం గుర్రాలచెరువు గ్రామానికి చెందిన బొక్క అనసూర్య, తన కుమార్తె మొదటి కాన్పు ఆర్థిక సహాయం కోసం జిల్లా కార్మిక శాఖలో దరఖాస్తు చేసి రెండేళ్లు గడిచినా ఇప్పటివరకు క్లెయిమ్ మొత్తం ఖాతాలో జమ కాలేదని తెలిపారు . తనకు రావాల్సిన ఆర్థిక సహాయాన్ని అందించాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కార్మిక శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలానికి చెందిన వడ్లనపు లత, డిగ్రీ వరకు చదివిన తనకు అంగన్వాడీ హెల్పర్ పోస్టుకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ వయస్సు కొన్ని నెలలు అధికంగా ఉందనే కారణంతో దరఖాస్తును నిరాకరిస్తున్నారని తెలిపారు. తన దరఖాస్తును మరోసారి పరిశీలించి న్యాయం చేయాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. మణుగూరు మండలం ఆర్లపురం గ్రామానికి చెందిన తాటి వెంకటమ్మ, సర్వే నంబర్ 17లోని 1.20 కుంటల భూమి సింగరేణి ఓపెన్‌కాస్ట్ పరిధిలో కోల్పోతున్నానని తెలిపారు. అయితే రికార్డుల్లో 0.24 కుంటల భూమి మాత్రమే నమోదై ఉండగా, మిగిలిన 0.36 కుంటల భూమి రికార్డుల్లో నమోదు కాలేదని తెలిపారు . తన భూమిని రీ-సర్వే చేసి రికార్డులను సరిచేయాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని మణుగూరు తహసీల్దార్‌కు ఎండార్స్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కవిత, పదో తరగతి వరకు చదువుకున్నానని, తన భర్త గుండెపోటుతో మరణించడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని తెలిపారు. కుటుంబ పోషణకు ఉపాధి కల్పించాలని కోరుతూ సమర్పించిన వినతిని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ లోని 10 షట్టర్లకు రీ-టెండర్ నిర్వహించాలి

**-దళారుల కనుసన్నుల్లో షట్టర్లు.. నిజమైన వ్యాపారులకు అవకాశం కల్పించాలి**

**నంగునూరు, సెప్టెంబర్ 28(తెలంగాణ పత్రిక):**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో ఉన్న 10 షట్టర్ల విషయంలో పారదర్శకంగా టెండర్ నిర్వహించి నిజమైన వ్యాపారులకు న్యాయం చేయాలని గ్రామానికి చెందిన దేవులపల్లి నవీన్ కోరారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా దేవులపల్లి నవీన్ మాట్లాడుతూ.. వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో వ్యాపార కార్యకలాపాల కోసం ఏర్పాటు చేసిన 10 షట్టర్ల విషయంలో సరైన టెండర్ ప్రక్రియ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం ఈ షట్టర్లు కొంతమంది దళారుల కనుసన్నుల్లో కొనసాగుతున్నాయని, దీంతో వ్యాపారం చేసుకోవాలనే ఆసక్తి ఉన్న స్థానికులు, నిజమైన వ్యాపారులకు అవకాశాలు దక్కడం లేదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం షట్టర్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తే అర్హత కలిగిన ప్రతి వ్యాపారికి సమాన అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు, మధ్యవర్తుల జోక్యానికి తావులేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మార్కెట్ కమిటీకి కూడా ఆదాయం సమకూరేలా షట్టర్లను నిబంధనల ప్రకారం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే షట్టర్ల కోసం పలువురు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నప్పటికీ, సరైన విధంగా టెండర్ నిర్వహించకపోవడంతో వారికి అవకాశం లేకుండా పోతుందని అన్నారు. అధికారులు మార్కెట్ కమిటీ పరిధిలోని 10 షట్టర్ల పరిస్థితిని పూర్తిస్థాయిలో పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. షట్టర్ల కేటాయింపులో పారదర్శకత కోసం రీ-టెండర్ నిర్వహించి, బహిరంగంగా ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న నిజమైన వ్యాపారులకు అవకాశం కల్పించి, దళారుల ప్రమేయాన్ని అరికట్టాలని కోరారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని వ్యాపారులకు న్యాయం చేయాలని అధికారులకు తెలిపారు.

# జూనియర్ కళాశాలల అండర్--19 బాల, బాలికల వాలీబాల్ పోటీలు విజయవంతం

**తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 28**
కరీంనగర్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా జూనియర్ కళాశాలల ఎస్‌జీఎఫ్ అండర్--19 బాల, బాలికల వాలీబాల్ టోర్నమెంట్--కమ్--సెలక్షన్స్ సోమవారం ఢిల్లీ జూనియర్ కళాశాల, రేకుర్తి, కరీంనగర్‌లో విజయవంతంగా నిర్వహించారు. ఈ పోటీలను సీనియర్ సూపరింటెండెంట్ బల్విందర్ సింగ్, కళాశాల చైర్మన్ సతీష్ రెడ్డి, ఎస్‌జీఎఫ్ అండర్--19 కార్యదర్శి ఎల్. బన్సీలాల్ క్రీడాకారులతో కరచాలనం చేసి మ్యాచ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీనియర్ సూపరింటెండెంట్ బల్విందర్ సింగ్ మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందని అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, నిరంతరం సాధన చేసి తమ ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎస్‌జీఎఫ్ అండర్--19 కార్యదర్శి ఎల్. బన్సీలాల్ మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను వారి ప్రదర్శన ఆధారంగా రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపిక చేస్తామని తెలిపారు. క్రీడాకారులు క్రమశిక్షణతో, క్రీడాస్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని సూచించారు. పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. బాల, బాలికల విభాగాల్లో జరిగిన పోటీలు హోరాహోరీగా సాగాయి. అనంతరం విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు, ట్రోఫీలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అశోక్, నాగుల శ్రీనివాస్, సరిత, అజీమ్, బానోతు, హరీష్ రాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.







Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన వసతులు కల్పించాలి



-కలెక్టర్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

-ఆహారం, పారిశుధ్యం, హాజరు, మౌలిక వసతులపై నిరంతర పర్యవేక్షణ

-విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత.. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా చర్యలు

-చలికాలంలో వెచ్చని నీరు, దుప్పట్లు అందుబాటులో ఉంచాలి

-దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా చర్యలు

-ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి

-రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

పెద్దపల్లి,ప్రతినిధి సెప్టెంబర్-28 ( తెలంగాణ పత్రిక )





రాష్ట్రంలోని పాఠశాల విద్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల పరిధిలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను పటిష్టంగా పర్యవేక్షిస్తూ, విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం రెసిడెన్షియల్ విద్యాసం స్థల నిర్వహణ, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యతో పాటు వారికి అందుతున్న మౌలిక వసతులపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కలెక్టర్లు క్రమం తప్పకుండా రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించాలని సూచించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమావేశంలో ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతున్నప్పటికీ కొన్ని చోట్ల ఆహార విషబాధ, ఎలుకలు, పాముకాటు వంటి ఘటనలు చోటుచేసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేసిన విషయాన్ని సీఎస్ ప్రస్తావించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సీఎస్ తెలిపారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల లోపాలు తదితర అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు. వంటశాలలను ఆధునీకరించే అవకాశం ఉన్న చోట్ల పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని సూచించారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో క్షేత్రస్థాయి పరిస్థితులను ఉన్నతస్థాయిలో పర్యవేక్షించేందుకు రూపొందించిన డ్యాష్‌బోర్డ్‌ను కలెక్టర్లు క్రమం తప్పకుండా పరిశీలించాలని సంజయ్ జాజు తెలిపారు. విద్యాసంస్థల్లోని సౌకర్యాలు, లోపాలు, చేపట్టిన పరిష్కార చర్యల వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని అన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో చేపట్టిన మార్పులను ఉన్నతస్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షించేందుకు వీలుంటుందని తెలిపారు. జిల్లాలో రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు సంబంధించి ప్రతికూల నివేదికలు వచ్చినప్పుడు అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ జరపాలని సీఎస్ సూచించారు. ఏదైనా సమాచారం తప్పుడు ప్రచారంగా ఉన్నట్లు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని, వాస్తవంగా సమస్య ఉన్నట్లు తేలితే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం డైట్ ఛార్జీలు, కాస్మెటిక్ ఛార్జీలను పెంచి అమలు చేస్తోందని, కాస్మెటిక్ ఛార్జీలను డీబీటీ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకుస్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అవసరమైన దుప్పట్లను ముందుగానే సమకూర్చాలని సీఎస్ ఆదేశించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవన యజమానులతో కలెక్టర్లు సమావేశమై అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడికి అవసరమైన శిక్షణ అందేలా చర్యలు చేపట్టాలని సీఎస్ తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇకపై ప్రతిరోజూ ఒక లక్ష యూనిఫారాలు కుట్టేలా చర్యలు తీసుకోవాలని, దసరా నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల కుట్టిన యూనిఫారాలు అందేలా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. యూనిఫాం క్లాత్ ఇప్పటికే జిల్లాలకు చేరినందున కుట్టు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల నిర్వహణకు సంబంధించిన అన్ని అంశాలను సమగ్రంగా పర్యవేక్షిస్తూ, క్షేత్రస్థాయిలో చేపట్టిన చర్యలు, సమస్యల పరిష్కార వివరాలను ఇంటిగ్రేటెడ్ పోర్టల్‌లో క్రమం తప్పకుండా అప్‌డేట్ చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కలెక్టర్లను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా విద్యాశాఖ అధికారిశారద, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎం.రవీందర్ ,బీసీ గురుకులాల కోఆర్డినేటర్ మణిదీప్తి, జిసిడిఓ కవిత, రెసిడెన్షియల్ సంస్థల పర్యవేక్షకులు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అధికారి శ్రీనాథ్, మైనారిటీ సంక్షేమ గురుకుల పాఠశాలలు అధికారి,భాగ్యలక్ష్మి, గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు శ్రీలత, అశోక్ కుమార్ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 17 ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి ఉషు క్రీడా పోటీలకు సైమా క్రీడాకారుల ఎంపిక

గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28



ఆదివారం రోజున స్థానిక ఫండస్ పాఠశాల కరీంనగర్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి అండర్ 17 ఉషు క్రీడా పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన జెడ్ పి హెచ్ ఎస్ కొత్తపల్లి, నర్మాల గురుకుల పాఠశాలకి చెందిన 12 మంది క్రీడాకారులు పాల్గొని 6 బంగారు,6 వెండి పథకాలు సాధించి, 5 గురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు అని జిల్లా ఉషు కార్యదర్శి విక్రం తెలిపారు 45 బాలుర విభాగంలో పి. గౌతమ్ బంగారు పథకం 48 బాలుర విభాగం లో బి. శశాంత్ వెండి పథకం 52 బాలుర విభాగం లో బి. సాయి తేజ బంగారు పథకం 56 బాలుర విభాగంలో జి. శ్రీనాద్ వెండి పథకం 60 బాలుర విభాగం లో సి ఎచ్. రామ్ చరణ్ వెండి పథకం 70 బాలుర విభాగంలో బి సాయి క్రిష్ణ బంగారు పథకం 45 బాలికల విభాగంలోఎ.క్రిషిక వెండి పథకం 48 బాలికల విభాగం లో సి ఎచ్. నిహారిక బంగారు పథకం 52 బాలికల విభాగం లోఎ. తేజశ్విని వెండి పథకం 56 బాలికల విభాగం లో పి. వర్షిత వెండి పథకం 60 బాలికల విభాగం లోఎల్. కీర్తన వెండి పథకం 65 బాలికల విభాగం లో వి. శ్రీ హర్షిని బంగారు పథకాలు సాధించారు బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులు ఈ నెల 28నుండి 30 వరకు జి హెచ్ ఎం సి స్పోర్ట్స్ కాంప్లెక్స్ హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి ఉషు క్రీడా పోటీలలో పాల్గొంటారు .రాష్ట్ర స్థాయి ఉషు పోటీలకు ఎంపిక అయిన క్రీడాకారులను డి వై ఎస్ ఒ అజ్మీరా రాందాస్, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి రవీందర్, గంభీరావుపేట మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గంగారాం, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గంభీరావుపేట మండల పి ఈ టి కన్వీనర్ భాను పి ఈ టి లు భారతి,లక్ష్మి,మండల పి ఈ టి బృందం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందించారు.

# జాతీయ స్థాయి కరాటేలో పోత్కపల్లి బాలికలు

-రెండు స్వర్ణాలు.. ఒక వెండి పతకంతో అదరగొట్టిన పీఎం శ్రీ విద్యార్థినులు

తెలంగాణ పత్రిక/ ఓదెల (సెప్టెంబర్ 28)




హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఏజీఆర్ గార్డెన్స్, బట్టుపల్లిలో ఈనెల 27వ తేదీ ఆదివారం నిర్వహించిన నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్--2026 పోటీల్లో ఓదెల మండలం పోత్కపల్లి పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొనగా, పోత్కపల్లి పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. అండర్--14 వెపన్ డబుల్ నాంచక్ కటాస్ విభాగంలో కందుల అమూల్య అద్భుత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. అదేవిధంగా అండర్--14 కటాస్ విభాగంలో ఎర్ర అస్మిత గోల్డ్ మెడల్, గంగారపు కీర్తి సిల్వర్ మెడల్ సాధించి పాఠశాలకు, మండలానికి, జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థినులకు మండల విద్యాధికారి వై. రమేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేసి ఘనంగా అభినందించారు. విద్యార్థినులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించడానికి కృషి చేసిన గ్రాండ్ మాస్టర్ కుండీల సదానందంను మండల విద్యాధికారి వై. రమేష్ ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థినులకు క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందించి, పోటీలకు సిద్ధం చేసిన గ్రాండ్ మాస్టర్ సదానందం సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏభూసి శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించడం అభినందనీయమన్నారు. కరాటే వంటి క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థినులను, వారికి శిక్షణ అందించిన గ్రాండ్ మాస్టర్ కొండిల్ల సదానందం ను అభినందించారు. ఈ విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. విద్యార్థినులకు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

## 'సీరత్ ఎక్స్‌పో': డ్రగ్స్ వ్యతిరేక స్కిట్‌కు ద్వితీయ బహుమతి గెలుచుకున్న కరీంనగర్ బాయ్స్ 3 విద్యార్థులు

తెలంగాణ పత్రిక కరీంనగర్ సెప్టెంబర్ 28



జమాతే ఇస్లామీ హింద్, కరీంనగర్ విభాగం ఆధ్వర్యంలో ఇటీవల ఘనంగా నిర్వహించిన 'సీరత్ ఎక్స్‌పో' ప్రదర్శనలో మొగ్దుంపూర్ గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల కరీంనగర్ బాయ్స్ 3 పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించారు.

నేటి సమాజంలో యువతను పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై "యాంటీ డ్రగ్స్" (Anti-Drugs) అనే సామాజికాంశంపై విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ప్రేక్షకులను, న్యాయ నిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు తమ నటనా కౌశలంతో డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను కళ్లకు కట్టినట్లుగా వివరించి సందేశాన్ని అందించారు. ఈ పోటీల్లో ద్వితీయ విజేతలుగా నిలిచిన విద్యార్థులకు నిర్వాహకులు రూ. 10,000 (పది వేల రూపాయలు) నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ మాట్లాడుతూ --- విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఇలాంటి సామాజిక స్పృహ కలిగించే కార్యక్రమాల్లో పాల్గొని ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. సమకాలీన అంశంపై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి బహుమతి సాధించిన విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## 25వసారి అధ్యక్షుడిగా గాదె లింగమూర్తి ఘన విజయం

-ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో ప్యానెల్ క్లీన్ స్వీప్




మంగపేట, సెప్టెంబర్ 28 (తెలంగాణ పత్రిక):

ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఎన్నికల్లో గాదె లింగమూర్తి నాయకత్వంలోని ప్యానెల్ ఘన విజయం సాధించిందని మంగపేట మండల ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వండ్లకొండ ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం మంగపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అత్యంత ఉత్కంఠభరితంగా జరిగిన ఎన్నికల్లో గాదె లింగమూర్తి 1,199 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించి 25వసారి అధ్యక్షుడిగా ఎన్నికై రికార్డు సృష్టించారని పేర్కొన్నారు. ఆయన ప్యానెల్ నుంచి పోటీ చేసిన ఎనిమిది మంది సభ్యులు సైతం భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ప్యానెల్ క్లీన్ స్వీప్ చేసిందన్నారు.

**24 ఏళ్లుగా సేవలందిస్తున్న నాయకత్వం**

2002లో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గత 24 ఏళ్లుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్ల సంక్షేమ సంఘాన్ని గాదె లింగమూర్తి సమర్థవంతంగా నడిపిస్తున్నారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో కేవలం మూడు పర్యాయాలు మాత్రమే ఎన్నికలను ఎదుర్కొన్నారని, మిగిలిన సందర్భాల్లో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఆయనపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమన్నారు.ప్రస్తుతం ఆయన రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా, రాష్ట్ర సలహాదారుడిగా, రెడిన్ ల్యాబ్స్ అధినేతగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

**సంఘం అభివృద్ధికి విశేష కృషి**

గాదె లింగమూర్తి నాయకత్వంలో సంఘం ఆర్థికంగా బలోపేతమైందని, వరంగల్ నడిబొడ్డున రూ.1.75 కోట్లతో నిర్మించిన సంఘ భవనం ప్రస్తుత మార్కెట్ విలువ రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు ఉంటుందని వివరించారు. సంఘానికి 400 గజాల స్థలంతో పాటు బ్యాంకు నిల్వల రూపంలో రూ.50 లక్షల అత్యవసర నిధులు ఉన్నాయని తెలిపారు.కరోనా విపత్కర పరిస్థితుల్లోనూ, భారీ వర్షాల సమయంలోనూ ప్రతి మండలంలోని ఫోటోగ్రాఫర్ కుటుంబాలను ఆదుకునేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపారని పేర్కొన్నారు. సంఘ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ, ప్రమాదవశాత్తు లేదా అనారోగ్యంతో సభ్యుడు మరణిస్తే వారి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.60 వేల ఆర్థిక సాయం అందిస్తున్నారని కొనియాడారు.

**విజయోత్సాహంలో ఫోటోగ్రాఫర్లు**

ఎన్నికల ఫలితాలు వెలువడగానే జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ఫోటోగ్రాఫర్లు చేసిన నినాదాలతో పరిసరాలు మార్మోగాయని తెలిపారు. గాదె లింగమూర్తిపై సభ్యులకు ఉన్న నమ్మకమే ఈ విజయానికి కారణమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి పలువురు ప్రముఖులు, వివిధ సంఘాల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో మంగపేట మండల ఫోటోగ్రాఫర్స్ కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు షీ టీం, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించాలి



మాడ్గులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 28:(తెలంగాణ పత్రిక):-
విద్యార్థులు సత్ప్రవర్తనతో మెలిగి చదువుతో పాటు షీ టీం, పోలీస్ చట్టాలు, సైబర్ నేరాలపై పూర్తి అవగాహన కల్పించుకోవాలని మిర్యాలగూడ షీ టీం పోలీసులు సూచించారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు, షీ టీం సర్కిల్ ఇన్ స్పెక్టర్ శైలజ సూచనలతో మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోసోమవారంవిద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి మిర్యాలగూడ షీ టీం ఏఎస్ఐ తబిత, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ మోజీస్ హుస్సేన్ హాజరై విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై వివరించారు. మైనర్ డ్రైవింగ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్, ఆన్ లైన్ మోసాలు, రోడ్డు భద్రతా నియమాలు, షీ టీం లక్ష్యాలపై విద్యార్థులకు తెలియజేశారు. రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరి వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ పెట్టుకోవడం ఎంత అవసరమో వివరించారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల జరిగే ఘోర ప్రమాదాలను ఉదాహరణలతో తెలియజేశారు. పాఠశాలకు వచ్చే విద్యార్థులు నీ టర్న్ అవుట్, హెయిర్ కటింగ్ వంటి విషయాల్లో క్రమశిక్షణ పాటించాలని సూచించారు.

**ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చట్టరీత్యా నేరం:**
విద్యా సంస్థల్లో ర్యాగింగ్ అనేది చట్టరీత్యా తీవ్రమైన నేరమని, దాని వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని, బాధితులు భయపడకుండా వెంటనే ఉపాధ్యాయులకు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా బాలికలను వేధించే ఈవ్ టీజింగ్ పట్ల కూడా కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

**సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి:**
ప్రస్తుతం సోషల్ మీడియా వినియోగం పెరగడంతో దాని వల్ల కలిగే లాభనష్టాలను వివరించారు. తెలియని వ్యక్తులతో పరిచయాలు, వ్యక్తిగత ఫోటోలు పంచుకోవడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయని, అపరిచితులు బెదిరింపులకు పాల్పడితే ధైర్యంగా షీ టీం ను ఆశ్రయించాలని తెలిపారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్, సైబర్ నేరాల వల్ల చాలా మంది ఆర్థికంగా, మానసికంగా నష్టపోతున్నారని, అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు.

**ఆపదలో ఉంటే వెంటనే సంప్రదించండి:**
ఆపదలో ఉన్న మహిళలు, బాలికలు భయపడకుండా డయల్ 100 కు లేదా షీ టీం వాట్సాప్ నంబర్ కు సమాచారం ఇస్తే తక్షణ సహాయం అందిస్తామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఏఎస్ఐ తబిత తెలిపారు.ఈ కార్యక్రమంలో తోపుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అలుగుబెల్లి అరుణకుమారి, ఉపాధ్యాయులు జాఫర్, మోదుగు శేఖర్ రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలయాల్లో దొంగతనాలు

**నూకలమర్రి, బాలరాజుపల్లిలో ఆలయాల తాళాలు పగలగొట్టి దొంగతనం**

**ఆలయాల నిర్వాహకులు అప్రమత్తం గా ఉండాలన్న ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి**

వేములవాడ రూరల్, సెప్టెంబర్,28, తెలంగాణ పత్రిక.
వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూకలమర్రి గ్రామంలో గల ఎల్లమ్మ దేవాలయం, పెద్దమ్మ దేవాలయం, అలాగే బాలరాజుపల్లి గ్రామంలోని పెద్దమ్మ దేవాలయంలో 27-09-2026 అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఆలయాల తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి దొంగతనాలు చేశారు అని వేములవాడ రూరల్ ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.ఆలయాల్లోకి ప్రవేశించిన గుర్తుతెలియని దొంగలు అక్కడ భద్రపరిచిన బంగారు ఆభరణాలు, నగదు మరియు ఇతర విలువైన వస్తువులను అపహరించినట్లు ప్రాథమికంగా గుర్తించబడింది. ఈ ఘటనలపై సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలాలను పరిశీలించి, ఆధారాలను సేకరించటం జరిగింది. ఈ ఘటనలకు సంబంధించి కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనది. చోరీలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి పట్టుకునేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించాం అని సంఘటనా స్థలాల పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాల ఫుటేజీలు, అనుమానిత వ్యక్తుల కదలికలు మరియు ఇతర ఆధారాలను పరిశీలిస్తున్నాము .ఇటీవల ఆలయాల లో దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఆలయ నిర్వాహకులు రాత్రి వేళల్లో ఆలయాల్లో నగదు, బంగారు ఆభరణాలు మరియు ఇతర విలువైన వస్తువులను ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి ప్రతీ దేవాలయం వద్ద విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి, ఆలయాల వద్ద తగిన లైటింగ్ ఏర్పాటు చేసి రాత్రి వేళలో కూడా వెలుతురు ఉండేలా లైట్ లు వేసి ఉంచాలి ,గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు,వాహనాలు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# మహిళా సంఘాల సభ్యులు వ్యాపారవేత్తలుగా ఎదగాలి








**-మంత్రి సీతక్క.**

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28:
మహిళా సంఘాల సభ్యులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని వ్యాపారవేత్తలుగా ఎదగాలని రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం ములుగు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం రెండో అంతస్తులో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, టీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి మంత్రి ప్రారంభించారు. అనంతరం క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడు తూ మహిళా సంఘాల సభ్యుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు మహిళలకు స్థిరమైన ఉపాధి కల్పించడంతో పాటు వ్యాపార నిర్వహణలో అనుభవాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఐడీఓసీలో విధులు నిర్వహించే అధికారులు, ఉద్యోగులు, వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు రుచికరమైన, నాణ్యమైన ఆహార పదార్థాలను సరసమైన ధరలకు అందించాలని సూచించారు. వినియోగదారుల ఆదరణ పొందేలా సేవలు అందిస్తూ క్యాంటీన్‌ను ఆదర్శవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం హామీలు అమలు చేయాలని సిరిసిల్లలో రోడ్డెక్కిన ఆటో డ్రైవర్లు.!




తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆటో డ్రైవర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రోడ్డెక్కారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వారు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆటో కార్మికులకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులు గడుస్తున్నా ఆ హామీలు నెరవేరకపోవడంతో డ్రైవర్లలో తీవ్ర నిరాసక్తత వ్యక్తమవుతోందని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో సిరిసిల్ల పట్టణంలోని పాత బస్ స్టాండ్ సమీపంలో గల నేతన్న చౌక్ వద్ద ఆటో డ్రైవర్లు సంఘటితమై ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలియజేశారు. ఈ నెల ముప్పైవ తేదీన సిరిసిల్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఆటో కార్మికులు ఈ ఆందోళనకు దిగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగానైనా తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించి హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. రోజురోజుకూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, స్పేర్ పార్ట్స్ రేట్లు, పెట్రోల్, డీజిల్ ధరలతో ఆటో కుటుంబాల పోషణ భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆటో డ్రైవర్‌కు ఏటా పన్నెండు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వెంటనే అందించాలని కోరారు. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి, ప్రమాదవశాత్తు చనిపోయిన డ్రైవర్ కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల పర్యటనలో భాగంగా జరిగే బహిరంగ సభలో ఆటో డ్రైవర్ల సమస్యలపై సానుకూల ప్రకటన చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలను ఉధృతం చేస్తామని ఆటో కార్మికులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో యూనియన్ నాయకులు, స్థానిక డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 65 ఏళ్ల దరిద్రాన్ని తొమ్మిదిన్నరేళ్లలో కడిగేసిన కేసీఆర్



తెలంగాణ పత్రిక ప్రత్యేక కథనం.
సమైక్య రాష్ట్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురై ఎండిన నెర్రెలు బారిన భూములతో, కరెంటు కోతలతో, వలసల రాష్ట్రంగా అల్లాడిపోయిన తెలంగాణ ప్రాంతం స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ నాయత్వంలో అద్భుతమైన ప్రగతిని సాధించింది. ఆనాడు తెలంగాణలో కనీవినీ ఎరుగని రీతిలో లేని వసతులు, కల్పించని సౌకర్యాలు నేడు ప్రతి గడపగడపకు గ్రామ గ్రామాలకు చేరాయి. భారతదేశంలో మరే రాష్ట్రంలోనూ లేనన్ని సరికొత్త అభివృద్ధి పనులు, అద్భుతమైన సంక్షేమ పథకాలు అమలు చేసి దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది. ఇవన్నీ కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అద్భుతంగా అమలయ్యాయి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వంలో ఏ ఒక్క పథకం కూడా సరిగ్గా అమలు కావడం లేదని, ప్రజలంతా కేసీఆర్ పాలనే మళ్లీ రావాలని కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. సమైక్య రాష్ట్రంగా ఒకనాడు కేసీఆర్ కంటతడి పెట్టాడు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మా రాష్ట్రం మాకు కావాలంటూ, మా రాష్ట్రానికి నీళ్లు లేవంటూ ఏ ఒక్క రాజకీయ నాయకుడు ఏ పార్టీ రాజకీయ నాయకుడు ప్రశ్నించలేకపోయాడు ఎట్లయితే గట్లయే అని ధైర్యం చేసి, ఓకే ఒక్క బక్క పల్చని కేసీఆర్ ప్రభుత్వాలను నిలదీశాడు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రాష్ట్రాన్ని తెచ్చిన మొగోడు, మొనగాడు కేసీఆర్. అప్పట్లో సమైక్య రాష్ట్రంలో ఎటు చూసినా వర్షాలు కొడితేనే నీళ్లు లేకపోతే ఎక్కడా చూసిన ఏ ఊరు చూసినా చుక్క నీళ్లు లేక రైతులు అరిగోసపడ్డారు తల్లడిల్లారు. కెసిఆర్ అంటే ప్రతి మనిషికి అభిమానం ప్రేమ అనురాగం అందుకే నేడు రైతులు, వృద్ధులు, ప్రజలందరూ కేసీఆర్ పాలన గుర్తు చేసుకుని పాటలు గ్రామ గ్రామాన పల్లె నుండి పట్టణాల దాకా మళ్లీ ఎప్పుడొస్తావు కేసీఆర్ అంటూ పాటల రూపంలో నిరసన తెలుపుతున్నారు ఎదురు చూస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు కేవలం రెండు వందల రూపాయల పింఛన్ కోసం వృద్ధులు, వికలాంగులు, వితంతువులు బ్యాంకుల చుట్టూ, ఆఫీసుల చుట్టూ అధికారుల చుట్టూ ప్రజాప్రతినిధుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగారు దయనీయమైన రోజులు అప్పుడు ఉండేవి. ఆనాడు పింఛన్ రాక అవస్థలు పడ్డ ప్రతీ ఒక్కరి కష్టాలను గుర్తించి, కేసీఆర్ నాయత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నేరుగా వారి ఇంటికే రెండు వేల రూపాయల పింఛన్‌ను ప్రతి నెలా టన్‌టన్‌మనేలా నేరుగా లబ్ధిదారుల చేతికి అందించిన ఘనత కేసీఆర్‌దే అందుకే ప్రతి వృద్ధురాలు వితంతు వికలాంగులు మా కన్న కొడుకు కెసిఆర్ అనేవారు కేవలం పింఛన్ల పెంపే కాకుండా, తెలంగాణ వ్యాప్తంగా సంచలన మార్పులు తెచ్చిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ఇవే: నిరంతర విద్యుత్ సరఫరా: ఒకప్పుడు పరిశ్రమలు, వ్యవసాయ రంగాలు, గృహాలకు కరెంటు కోతలతో తీవ్ర అంధకారం ఉండేది. కానీ కేసీఆర్ హయాంలో తెలంగాణలో 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ వ్యవసాయానికి, నిరంతర విద్యుత్ ఇతర రంగాల కు అందింది. భారతదేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. జలకళ సంతరించుకున్న సాగునీరు: తాగు, సాగునీరు లేక ఎండిపోయిన బంజరు భూములు కేసీఆర్ హయా ంలో కాళేశ్వరం సహా వివిధ ప్రాజెక్టులు, మిషన్ కాకతీయ ద్వారా పునరుద్ధరించబడిన చెరువులతో నిత్యం పచ్చదనంతో కళకళలాడాయి. లక్షలాది ఎకరాలకు సాగునీరు అందిస్తూ దేశానికే అన్నపూ ర్ణగా ఎదుగుతోంది. ఇంటింటికీ స్వచ్ఛమైన తాగు నీరు: నాటి రోజుల్లో తాగునీటి కోసం మహిళలు మైళ్ల దూరం నడవాల్సిన దుస్థితి ఉండేది. కానీ మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికీ నల్లా నీరు అందించి ఫ్లోరైడ్ రాక్షసిని తరిమికొట్టి, దేశంలోని ప్రతీ గ్రామానికి ఆదర్శంగా నిలిచింది. అపూర్వ సంక్షేమ పథకాలు: దేశ చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా రైతులకు పెట్టుబడి సాయం అందించే రైతు బంధు, రైతు భీమా, నిరుపేదల ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బంధు వంటి అనేక అపూర్వ సంక్షేమ పథకాలు అమలయ్యాయి. గురుకుల విద్యాలయాల విప్లవం: పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను, సన్నబియ్యంతో కూడిన భోజనాన్ని ఉచితంగా అందించేందుకు వందలాది రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీలను ఏర్పాటు చేసి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. సమైక్య పాలనలో కనుమరుగైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను బతుకమ్మ, బోనాలు వంటి పండుగలను రాష్ట్ర పండుగలుగా అధికారి కంగా నిర్వహించి ప్రపంచం ముందు సముచిత గౌరవాన్ని తెచ్చిన మహానీయుడు కేసీఆర్. తెలంగాణ ప్రతీ గడపలోనూ నవ్వులు పూయించి, అణగారిన వర్గాల ఆత్మగౌరవాన్ని ఆకాశమే హద్దుగా నిలబెట్టిన నాయకుడు మన కేసీఆర్. భారతదేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ లేనటువంటి సరికొత్త మౌలిక వసతులు, అపూర్వమైన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలే నేడు తెలంగాణను దేశానికే తలమానికంగా నిలబెట్టాయి. ఇదంతా నిజం కాదనే దమ్ము ధైర్యం ప్రతిపక్షాలకు ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
మంగళవారం
సెప్టెంబర్ 29 2026
కరీంనగర్



# ముఖ్యమంత్రి పర్యటనకు భద్రత ఏర్పాట్లపై చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ మరియు పోలీస్ కమిషనర్




కరీంనగర్ జిల్లా సెప్టెంబర్ 2 8 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఈనెల 30న కరీంనగర్కు రానున్న నేపథ్యంలో భద్రత ఏర్పాట్లపై విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎత్రాంగం పోలీస్ శాఖ సమన్వయంతో ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ చిత్రమిత్ర పోలీస్ కమిషనర్ గౌడ్స్ ఆలం సీఎం భద్రత అధికారులను నూతన కలెక్టరేట్ రాంగనాన్ని పరిశీలించారు కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలిపారు తెలంగాణ తల్లి విగ్రహం నూతన కలెక్టరేట్ భవనం సమావేశ మందిరం జిల్లా కలెక్టర్ నూతన చాంబర్ పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ సిపి సీఎం భద్రత అధికారులు పరిశీలించారు .ముఖ్యమంత్రి రాక కార్యక్రమాల నిర్వహణ కాన్వాయ్ రాకపోకలు తిరుగు ప్రయాణం వరకు చేపట్టాల్సిన భద్రత చర్యలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు అనంతరం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో భద్రత ఫోటోషాప్ ఇతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు సెక్యూరిటీ లైజన్ ఏఎస్ఎల్ సమీక్షలో భద్రతా ఏర్పాట్లు బందోబస్తు ఎలిఫెంట్ సీఎం కామెంట్ వెళ్లే మార్గం రాత్రి నియంత్రణ పార్టీలు అత్యవసర వైద్య సేవలు అగ్నిపాప ఏర్పాటు చేశారు సీఎం పర్యటించే ప్రాంతాల్లో భద్రత ప్రమాణ సమానాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన విధులను సమన్వయంతో స్వేచ్ఛ తట్టకుండా నిర్వహించాలని ఆదేశించారు నిర్దిష్ట సమయంలోగా ఏర్పాటను పూర్తి చేసి ప్రతి అంశాన్ని పరిశీలించి స్వీకరించాలని సూచించాలి ఎలాంటి తప్పిదాలు నిర్లక్ష్యాన్ని చావు లేకుండా అప్రమత్తంగా పనిచేయాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ప్రత్యేకంగా రోడ్ల భవనాలు అటవీ విద్యుత్తు ఎక్సైజ్ పోలీస్ రెవెన్యూ అధికార శాఖ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు కేటాయించిన బాధ్యతలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు పోలీస్ కమిషనర్ గౌడ్స్ ఆలం మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు వద్ద సీఎం స్వాగతం నుంచి తిరిగి హెలికాప్టర్ బయలుదేరే వరకు ప్రతి దశలో పోలీస్ సిబ్బంది అక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు సీఎం కాన్వాయ్ గౌరవ వందనం భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిషానిర్దేశం చేశారు విధులు కేటాయించిన రోప్ సిబ్బంది రూట్ అధికారులు ప్రత్యేక అప్రమతితో ఉండాలని సూచించారు అవసరమైన ప్రాంతాల్లో భారీ కేట్లు ఏర్పాటు చేయడంతో పాటు పార్కింగ్ ఏర్పాటను పర్యవేక్షించాలని ప్రార్థి పోలీసులను ఆదేశించారు అన్ని శాఖల అధికారులు పోలీస్ సిబ్బందికి సహకరిస్తూ సమన్వయంతో పనిచేయాలని కోరారు ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనం

## మాజీ సర్పంచులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ డిమాండ్

తెలంగాణ పత్రిక సిరిసిల్ల టౌన్

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాజీ సర్పంచులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లుల సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. 2019--2024 మధ్య కాలంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టిన మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా చైర్మన్ గజ్జెల దేవరాజ్ డిమాండ్ చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు, వివిధ కుల సంఘాల భవనాలు, మహిళా సంఘాల భవనాలు, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు, గ్రామపంచాయతీ ట్రాక్టర్లు, చెత్త సేకరణ పరికరాలు, ట్యాంకర్లు తదితర ప్రజా అవసరాల కోసం పనులు నిర్వహించిన మాజీ సర్పంచులకు బిల్లులు రాకపోవడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాకుండా రాష్ట్రంలోని వివిధ శాఖలకు సంబంధించిన కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులను కూడా వెంటనే చెల్లించాలని కోరారు. 2026 జూన్‌లో కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై ప్రభుత్వం చెల్లింపులు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అమలుకాకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ముందు పలు ప్రశ్నలను ఉంచుతున్నామని జేఏసీ స్పష్టం చేసింది. 2019--2024 మధ్య గ్రామాల్లో అభివృద్ధి పనులు




చేసిన మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు ఎప్పుడు పూర్తిగా చెల్లిస్తారు?, మాజీ సర్పంచులకు ఇంకా ఎంత మొత్తం బకాయి ఉంది?, జిల్లా వారీగా, మండలాల వారీగా పూర్తి వివరాలను ప్రభుత్వం ఎందుకు వెల్లడించడం లేదు?, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాజీ సర్పంచుల సమస్యకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ఎప్పుడు ప్రకటిస్తారు? అని నిలదీశారు. అలాగే కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లుల మొత్తం ఎంత?, జూన్ 2026లో బిల్లులు విడుదల చేస్తామన్న హామీ ప్రకారం ఇప్పటివరకు ఎంత మొత్తం చెల్లించారు? అని ప్రశ్నించారు.

**తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వాలి**

2023 కాంగ్రెస్ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయింపు, వారిపై ఉన్న కేసుల ఉపసంహరణ, తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ. 25,000 గౌరవ పింఛన్ మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం వంటి హామీలను ఎంతవరకు అమలు చేశారో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. ఉద్యమకారులకు అధికారిక గుర్తింపు, ఐడీ కార్డుల జారీపై కూడా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.

**సీఎం సిరిసిల్ల పర్యటనపై హెచ్చరిక**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెప్టెంబర్ 30న సిరిసిల్ల పర్యటనకు వస్తున్న నేపథ్యంలో, ఆయన పర్యటనకు వచ్చేలోపు మాజీ సర్పంచులు, కాంట్రాక్టర్ల పెండింగ్ బిల్లులపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలని డిమాండ్ చేశారు. బిల్లుల విడుదలకు సంబంధించి కచ్చితమైన తేదీని ముఖ్యమంత్రి స్వయంగా సభా వేదికగా ప్రకటించాలని, లేనిపక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ముందుగా పెండింగ్ బిల్లులపై స్పష్టమైన ప్రకటన చేయాలని, ఆ తర్వాతే సభ నిర్వహించాలని గజ్జెల దేవరాజ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జేఏసీ జిల్లా గౌరవాధ్యక్షులు బుస వేణు, రాచర్ల వెంకన్న, మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, మాజీ కౌన్సిలర్ పత్తిపాక పద్మశంకర్, మాజీ ఎంపీపీ పూసపల్లి సరస్వతి, మాజీ జెడ్పీటీసి గుగులోతు రేణ, జేఏసీ రాష్ట్ర నాయకురాలు కర్నే లక్ష్మి, మడుగుల వనజ, ఎస్.కె సికిందర్, తిరునరహరి భానుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయాలి.. భూకబ్జాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

**-బీఆర్ఎస్ నేతల డిమాండ్!**

సిరిసిల్ల (జర్నలిస్ట్/రాజకీయ విభాగం):

సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, న్యాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై, సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై వారు విమర్శల బాణాలు ఎక్కుపెట్టారు.

**ఆరు గ్యారంటీలు, 420 హామీలపై స్పష్టత ఇవ్వాలి:**

తోట ఆగయ్య సమావేశంలో తోట ఆగయ్య మాట్లాడుతూ సిరిసిల్ల ప్రజల గుండెల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పదిలంగా ఉన్నారని, ఆయన హయాంలో సిరిసిల్ల ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో ప్రజలందరికీ తెలుసన్నారు. కాంగ్రెస్ తన పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో తీవ్రంగా విఫలమైందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి సిరిసిల్ల పర్యటన సందర్భంగా ఆరు గ్యారంటీలు మరియు 420 హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రస్తావించిన భూకబ్జా ఆరోపణలపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం (ఔష్త్రఉవ ్రఖుజూవతీ) విడుదల చేసి పూర్తి వివరాలను బాహ్య ప్రపంచానికి వెల్లడించాలని డిమాండ్ చేశారు. నేతన్నల సంక్షేమం కోసం కేటీఆర్ తెచ్చిన వర్కర్ టు ఓనర్ పథకాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు.

**హామీలను తక్షణమే నెరవేర్చాలి: కొండూరు రవీందర్‌రావు**

న్యాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు మాట్లాడుతూ గత కొద్దికాలంగా కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల నియోజకవర్గానికి ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు. మల్కాపేట రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయడంతో పాటు, మిగిలిపోయిన ఇతర అభివృద్ధి పనులను త్వరగా చేపట్టాలని కోరారు. రైతుబంధును రూ.15,000కు పెంచి వెంటనే అందించాలని, రైతుబీమా పథకాన్ని ఎప్పటిలాగే నిరంతరాయంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న



మధ్యమానేరు నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పాల్గొన్న బి ఆర్ఎస్ కొండూరి రవీందర్రావు సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ధార్ల సందీప్, బోల్లిరామ్మోహన్, దారుణం లక్ష్మీనారాయణ పార్టీ ముఖ్య నాయకులు, కౌన్సిలర్లు మరియు మధ్యమానేరు గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టిన వార్డు సభ్యులు గ్యార దేవరాజ్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 28:

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని 4వ వార్డు పరిధిలో గల దుబ్బాక పోచమ్మ ప్రాంతంలోని మురుగు నీరు కాలువ సౌకర్యం లేక రోడ్డుపై మురుగు నీరు నిలిచిపోవడంతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానిక వార్డు సభ్యులు గ్యార దేవరాజు పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి మాజీ జెడ్పీటీసీ మల్లు గారి నర్సయ్య గౌడ్ దృష్టికి తీసుకెళ్లగా వారు సోమవారం రోజున సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించారు స్థానికులతో మాట్లాడి సమస్యను తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి మాజీ జెడ్పిటిసి రోడ్డుపై నిలిచిన మురుగు నీటిని తొలగించేందుకు తక్షణమే తాత్కాలిక చర్యలు చేపట్టారు స్థానిక వార్డు సభ్యులు గ్యార దేవరాజు మాట్లాడుతూ సమస్యకు తాత్కాలిక పరిష్కారం కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా మురుగు నీరు రోడ్డుపై నిలవకుండా అవసరమైన డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రతి సమస్యను గుర్తించి, తక్షణ పరిష్కారంతో పాటు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని స్థానిక వార్డు సభ్యులు గ్యార దేవరాజు తెలిపారు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న వార్డు సభ్యుడిని స్థానికులు అభినందిస్తున్నారు.

## ఎస్జీటీ ఉపాధ్యాయుల పనిభారం, ఒత్తిడిని ప్రభుత్వం తక్షణమే తగ్గించాలి

**-నల్లబ్యాడ్జీలు ధరించి ఎస్జీటీ ఉపాధ్యాయుల నిరసన**



తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(సెప్టెంబర్28):

రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలల్లో పనిచేస్తున్న ఎస్జిటి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పనిభారాన్ని, ఒత్తిడిని తగ్గించాలని, విద్యాశాఖ అమలు చేస్తున్న బోధనేతర యాప్లను వెంటనే రద్దుచేయాలని కోరుతూ సోమవారం నాడు పట్టణంలోని జెబిఎస్ పాఠశాల నందు ఎస్జీటీ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. జీవో నంబర్ 25 ను రద్దుచేసి తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జెబిఎస్ పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఎస్జీటీ ఉపాధ్యాయులు మాట్లాడుతూ..10కి పైగా బోధనేతర యాప్ లను ప్రవేశపెట్టి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను బోధనకు దూరం చేయడంతో పాటుగా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారనీ కాబట్టి రాష్ట్రప్రభుత్వం, విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ విషయంలో పునరాలోచించి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను భోదనకు మాత్రమే పరిమితం చేస్తూ తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించడం ద్వారా ప్రాథమిక పాఠశాలల బలోపేతానికి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేవిధంగా కృషిచేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, రమేష్, రవికుమార్, కృష్ణ, రాజు, శ్రీను, బాలాజీ, శేషు, జుంకిలాల్, మోహన్, రాంబాబు, ఫణిభాస్కర్, శివకృష్ణ, పూర్ణిమ, పుష్పలత, కళావతి, కవిత, రాధ, లక్ష్మి, తిరుపతమ్మ, సుజాత, రమణమ్మ, పద్మ, విజయ తదితర ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఎన్నికలు

**-ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి.**

వెంకటాపురం. (నూగురు) సెప్టెంబర్ 28 : తెలంగాణ పత్రిక ::

హనుమకొండ ములుగు రోడ్డు కె ఎస్ ఆర్ గార్డెన్ లో జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఎన్నికలు, అత్యంత ఉత్కంఠ భరితంగా కొనసాగాయి. గత 23 సంవత్సరాలుగా అధ్యక్షులుగా కొనసాగిన గాదె లింగమూర్తి, మరోసారి నూతన అధ్యక్షులుగా బంపర్ మెజారిటీతో ఎన్నిక కావడమే కాక తన 9 మంది అనుచర అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిచిన సందర్భంగా వాజేడు, వెంకటాపురం, మండలాల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ సీనియర్ ఫోటోగ్రాఫర్ వలు స రమేష్, అధ్యక్షతన, ముఖ్య సలహాదారులు రాగం సాంబశివరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అధ్యక్షులు చంద్రకళ, ఉపాధ్యక్షులు దారిశెట్టి నాగేశ్వరరావు, ఫోటోగ్రాఫర్లతో కేకు కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం వెంకటాపురం మెయిన్ సెంటర్లో నినాదాలు చేస్తూ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెన్నం రాజు, ఆనంద్, రంజిత్, కిషోర్, రవి, భాను, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.